జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 281 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, పుష్య మాసము, దక్షిణాయణము, హేమంత ఋతువు, సూర్యోదయం : 06:42 AM, సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ


- ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు
- అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం

2

## శిర్డీ వెళ్లే భక్తులకు అలర్ట్

- ఇకపై ఉచిత భోజనానికి టోకెన్ తప్పనిసరి!
- సాయి ప్రసాదాలయంలోకి వెళ్లాలంటే టోకెన్ ఉండాల్సిందే!
- శిర్డీలో నేరాలు అరికట్టేందుకు సాయి సంస్థాన్ కీలక నిర్ణయం

2



## రూపాయికి ఏమైంది?

- ప్రపంచం డాలర్ చుట్టూ తిరుగుతోంది.
- కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే
- డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్.. తగ్గకపోయినా పరేషాన్

2

## కాంగ్రెస్ నుంచి అది ఆశించడం మన తప్పే



- హస్తం పార్టీపై మోదీ ఫుల్ ఫైర్?!
- కాంగ్రెస్‌ది ఫ్యామిలీ ఫస్ట్ సిద్ధాంతం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉంది
- అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించింది

ప్రజా జ్యోతి న్యూఢిల్లీ

'సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పిదమే అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవం తంగా ఉందని కొనియాడారు. అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి - మిగతా 2లో

# స్థానిక సంస్థలు ఏకగ్రీవం కావాలి

- ఈ నెలలో రెండు భారీ బహిరంగ సభలు
- స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ
- సీనియర్ నేతలు, కొత్త నేతలు సమన్వయంతో పనిచేయాలి
- నాయకులు పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరించాలి
- పార్టీ విధానాలపై అనుమానాలు ఉంటే, పార్టీలో అంతర్గతంగా చర్చించాలే తప్ప బహిరంగ వ్యాఖ్యలు చేయరాదు



ప్రజా జ్యోతి హైదరాబాద్

హైదరాబాదులో నేడు తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సీఎల్పీ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ కులగణన, కేంద్ర బడ్జెట్, పార్టీ గీత దాటుతున్న నేతలు... తదితర అంశాలపై సీఎల్పీలో చర్చించారు. నాయకులు పార్టీ - మిగతా 2లో

## వందోసారి వరించిన అదృష్టం

- లాటరీలో రూ.59 కోట్ల జాక్‌పాట్
- రాత్రికి రాత్రే కోటీశ్వరుడిగా మారిన ఉద్యోగి
- లాటరీలో రూ.59కోట్ల జాక్‌పాట్
- ఈ లాటరీ మొత్తానికి ట్యాక్స్ కూడా ఉండకపోవడం గమనార్హం.



2

## కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం

- ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్
- యూజీసీ నిబంధనలను మార్చడంపై అభ్యంతరాలను ధర్మేంద్ర ప్రధాన్ కు తెలియజేశామని వెల్లడి
- రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని వ్యాఖ్య

2





## అది అన్ని దేశాల బాధ్యత

- 'అక్రమ వలసదారుల తరలింపు కొత్తేం కాదు
- అక్రమ వలసదారులను భారత్‌కు అమెరికా పంపడంపై రాజ్యసభలో కేంద్ర మంత్రి జైశంకర్ ప్రకటన
- అక్రమ వలసలను అరికట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాం
- వలసల సమయంలో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు

2

## కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు



- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ - మిగతా 2లో



# రూపాయికి ఏమైంది?

డాలర్ చుట్టూ ప్రపంచం తిరుగుతోంది. కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే. కొన్ని ఆఫ్రికన్ కంట్రీస్ కి ఎవరైనా ఫారినర్స్ వెళ్తే లోకల్ కరెన్సీ కంటే డాలర్లే కావాలంటారు. అట్లుంటది డాలర్ తోని. ఇంటర్నేషనల్ గా ఏ ప్రాబ్లమ్ వచ్చినా గిరాకీ పెరిగేది డాలర్ కే. యుద్ధాలైనా, రోగాలైనా.. పాండమిక్ అయినా, ఎండమిక్ అయినా.. ఏవైనా సరే అంతా అప్పుడు డాలర్, బంగారాన్నే నమ్ముకుంటారు. డాలర్‌కు భద్రమైన, ఎక్కడైనా చెల్లే కరెన్సీగా నమ్మకం ఉండడం వల్లే ఇది జరుగుతోంది. డాలర్‌ను వదిలించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలాంటి దేశాలకు వర్కవుట్ కావడం లేదు. అయితే డాలర్‌పై అతిగా ఆధారపడాల్సిన పరిస్థితిని మాత్రం తగ్గించుకునే రూట్లు వెతుక్కునే పనిలో భారత్ సహా మరికొన్ని దేశాలు ఉన్నాయి. అలా చేసినా ట్రంప్ కు కోపం పెరుగుతోంది. ఆల్టర్నేట్ కరెన్సీ కోసం చూస్తున్న దేశాలను టార్గెట్ చేసి మరీ ఎక్కడ కొట్టాలో అక్కడే గురి చూసి కొడుతున్నారు ట్రంప్. రూపాయి వాల్యూ పెరగాలన్నా, తగ్గాలన్నా కంటికి కనిపించేవి, కనిపించని ఫ్యాక్టర్స్ ఎన్నో బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తూ ఉంటాయి. ప్రెజెంట్ సిచ్యువేషన్ ఎలా ఉందంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్? తగ్గకపోయినా పరేషాన్ అన్నట్లుగా ఉంది. ఎందుకంటే పడితే ఒకరికి లాభం. పెరిగితే మరొకరి భారం. చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్ల మధ్య రూపాయి నలిగిపోతోంది. అందుకే ఇప్పుడు డాలర్ విలువ 87 రూపాయల 8 పైసలుగా నమోదైంది. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్ టైమ్ లో. ఒక్క డాలర్ 87 రూపాయలు అంటే తేలిగ్గా తీసుకోవడానికి లేదు. రంగంలోకి దిగాల్సిన పరిస్థితే కనిపిస్తోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఇంతలా తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రెజెంట్ అయితే సిచ్యువేషన్ ను అబ్జర్వ్ చేస్తోంది ఆర్బీఐ. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది చివరి నాటికి ఒక డాలర్ వాల్యూ 90 రూపాయలకు చేరుతుందనీ అంటున్నారు. అలాగే సర్దుకుపోవడమా.. చక్రం తిప్పడమా అన్నది ఆర్బీఐ, మార్కెట్లు, ప్రభుత్వం చేతిల్లోనే ఉంటుంది. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఏ పని చేయాలన్నా డాలర్ల రూపంలోనే చేయాలి. సో మన రుపీస్ ను ఎక్కువగా ఖర్చు చేయాలి. దీంతో ఒత్తిడి సహజంగానే పెరుగుతుంది. ప్రెజెంట్ రుపీ సిచ్యువేషన్ ను కేంద్రం అబ్జర్వ్ చేస్తోంది. అమెరికా డాలర్ విలువ 87ను దాటినా ఎలాంటి టెన్షన్ అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అంటున్నారు. రూపాయి చుట్టూ జరుగుతున్న ఫ్యాక్టర్స్ పై ఆర్బీఐ ఫోకస్ పెంచిందంటున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి ఎందుకు ఇంత క్షీణిస్తోందన్న మ్యాటర్ పై ఫోకస్ పెట్టి కొన్ని విషయాలు గుర్తించారు. ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్ అమ్మేసి, నిధులు తీసుకెళ్లిపోతున్నారు. అందుకే రూపీ మారకపు రేటుపై ఒత్తిడి పెరుగుతోందంటున్నారు ఆర్థిక శాఖ కార్యదర్శి. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్ గా మారి ఉద్యోగ కల్పన పెరిగింది. నిరుద్యోగం తగ్గింది. సో అక్కడి వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నాయి. అందుకే ఫారిన్ ఇన్వెస్టర్లంతా అమెరికా డాలర్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇంట్రెస్ట్ చూపుతుండడంతో మనలాంటి దేశాల నుంచి ఇన్వెస్ట్ మెంట్స్ తీసేసి అక్కడ పెడుతున్నారన్న మాట. జనవరిలో ఏకంగా 48 వేల కోట్లు వెనక్కు పట్టుకెళ్లారు. దీంతో డాలర్ కు డిమాండ్ పెరిగి, రూపాయి డౌన్ అవుతోంది. అటు ముడి చమురు రేట్లు పెరగడం, దాంతో పాటే మన బిల్లు కూడా పెరిగి రూపాయిపైనే ఒత్తిడి పడుతోంది. ఇదే కాదు మనదేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఇది మరో కారణం. అటు రుపీ వాల్యూ తగ్గడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటుకు లేటెస్ట్ గా జవాబు ఇచ్చారు. రూపాయి విలువను మార్కెట్టే నిర్ణయించాలన్నారు. డాలర్‌తో పోలిస్తే, రూపాయి వాల్యూ ఇంతే ఉండాలన్న టార్గెట్ ఏమీ పెట్టుకోలేదన్నారు. సో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండ్ క్లియర్ గా ఉంది. లెట్స్ వెయిట్ అండ్ సీ అని చూస్తున్నారు. మనదేశం చమురు అవసరాల కోసం చాలా వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అలాగే ఎలక్ట్రానిక్ గూడ్స్, యంత్ర పరికరాలనూ చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సిందే. వాటన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరపాలి. అలా చేయడం వల్ల మన ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపై ఎఫెక్ట్ పడుతుంది. అలాగే దిగుమతి చేసుకునే వంట నూనెలు, సహజవాయువు, బంగారం, లగ్జరీ కార్లు, గడియారాలు కొనాలన్నా చాలా మోతెక్కిపోతాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఫారిన్ కరెన్సీలో లోన్లు తీసుకున్న కంపెనీలకు భారం పెరుగుతుంది. వడ్డీ, అసలు తిరిగి చెల్లించడం చాలా కష్టమవుతుంది. దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే వ్యాపార సంస్థల లాభాల్లో కోత పడుతుంది. ఖర్చులు తడిసిమోపెడవుతాయి. స్టాక్‌మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు తప్పవు. ఇవే కావు.. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను పంపే తల్లిదండ్రులపై భారం చాలా పెరుగుతుంది. యూనివర్సిటీ ఫీజులు, పిల్లల రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ రూపాయలు పెట్టి వాటిని డాలర్లుగా మార్చి పంపాలంటే తడిసి మోపెడవుతుంది. ఇది భారతీయ తల్లిదండ్రులకు పెను భారమే. లోన్లు, ఇతర అప్పులు ఎక్కువ చేయాల్సి వస్తుందన్న మాట. డాలర్ తో రూపాయి విలువ తగ్గితే మన దేశం నుంచి వస్తువులు, సర్వీసెస్ ఎక్స్ పోర్ట్స్ చేసేవారికి మాత్రం లాభం జరుగుతుంది. మన దేశం నుంచి ఐటీ సేవల ఎగుమతులు చాలా ఎక్కువ. మెడిసిన్స్, వజ్రాభరణాలు, దుస్తులు, ఇంజినీరింగ్ విడిభాగాలు, ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి.

## పనితీరు.. మంత్రులకు ర్యాంకులు

**అమరావతి :** డిసెంబరు నెల వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం చెప్పారు. దస్త్రాలు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు. మంత్రులకు సీఎం చంద్రబాబు కేటాయించిన ర్యాంకుల వివరాలు ఇలా.. అగ్ర స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్, రెండో ర్యాంకు కందుల దుర్గేశ్, మూడో ర్యాంకు కొండపల్లి శ్రీనివాస్, నాలుగో ర్యాంకు నాదెండ్ల మనోహర్, ఐదో ర్యాంకు డోలా బాలవీరాంజనేయస్వామి, ఆరో ర్యాంకు సీఎం చంద్రబాబు ఏడో ర్యాంకు సత్యకుమార్, నారా లోకేశ్ కు 8వ ర్యాంకు వచ్చింది. అదేవిధంగా 9వ ర్యాంకు బీసీ జనార్థన్‌రెడ్డి, 10వ ర్యాంకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, 11వ ర్యాంకు సవిత, 12వ ర్యాంకుకొల్లు రవీంద్ర, 13వ ర్యాంకు గొట్టిపాటి రవికుమార్, 14వ ర్యాంకు నారాయణ, 15వ ర్యాంకు టీజీ భరత్, 16వ ర్యాంకు ఆనం రామనారాయణరెడ్డి, 17వ ర్యాంకు అచ్చెన్నాయుడు, 18వ ర్యాంకు రాంప్రసాద్‌రెడ్డి, 19వ ర్యాంకు గుమ్మడి సంధ్యారాణి, 20వ ర్యాంకు వంగలపూడి అనిత, 21వ ర్యాంకు అనగాని సత్యప్రసాద్, 22వ ర్యాంకు నిమ్మల రామానాయుడు, 23వ ర్యాంకు కొలుసు పార్థసారథి, 24వ ర్యాంకు పయ్యావుల కేశవ్, ఆఖరిగా వాసంశెట్టి సుభాష్ కు 25వ ర్యాంకు దక్కింది.

## కాంగ్రెస్ నుంచి అది ఆశించడం మన తప్పే

-మొదటిపేజీ తరువాయి

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు.

**'కాంగ్రెస్‌ది- ఫ్యామిలీ ఫస్ట్ సిద్ధాంతం'**

ప్రజలు మమ్మల్ని మూడు సార్లు విశ్వసించారని ప్రధాని మోదీ అన్నారు. "ఫ్యామిలీ ఫస్ట్ అన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అంటే కాంగ్రెస్‌కు అర్థం కావట్లేదు. కాంగ్రెస్ మోడల్ అంటే అబద్ధాలు, మోసం, బుజ్జగింపు, పక్షపాతం కలయిక. కానీ నేషన్ ఫస్ట్ అన్నది మా విధానం. అందుకే ప్రజలు అభివృద్ధి మోడల్?కు మద్దతు ఇచ్చారు. ఎన్?డీఏ ప్రభుత్వానికి అందరినీ సంతృప్తి పరిచే మోడల్. ప్రజల సంక్షేమం కోసం వనరులను గరిష్ఠంగా ఉపయోగించుకోవడమే మా ప్రయత్నం" అని మోదీ చెప్పారు. "దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించుకోవాలి. ఎప్పుడూ దేశ ప్రగతి గురించే మా ఆలోచన ఉంటుంది. పేదప్రజల ఉన్నతి కోసమే మా కార్యక్రమాలు ఉంటాయి. పదేళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం. దశాబ్దాలుగా ఓబీసీలు నిరాశలో కూరుకు పోయారు. ఓబీసీ ఎంపీల ప్రతిపాదనలను కాంగ్రెస్ తిరస్కరించింది. ఓబీసీ ఎంపీల ప్రతిపాదనలను కాంగ్రెస్ తిరస్కరించింది. ఓబీసీ ఎంపీల ఇబ్బందులు, కష్టాలు మేం విన్నాం."

**'అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కుట్రలు'**

ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారి కోసం 10 శాతం రిజర్వేషన్ తెచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. "ఎస్‌టీ, ఎస్‌టీ, బీసీలకు నష్టం లేకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చాం. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఓబీసీలు కూడా స్వాగతించారు. దివ్యాంగుల కోసం ఎన్నో ఉపాధి కల్పన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తున్నాం. చరిత్రాత్మకమైన నారీశక్తి వందన్ చట్టం కూడా చేశాం. కొత్త పార్లమెంటు భవనంలో తొలి నిర్ణయం నారీ శక్తి గురించే. అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చేందుకు కాంగ్రెస్‌కు మనసు అంగీకరించలేదు. అంబేడ్కర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ అనేక కుట్రలు చేసింది. కానీ ఇప్పుడు వారు జై భీమ్ అని అనాల్సి వస్తోంది. మా ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక, పారిశ్రామికీకరణపై దృష్టి పెట్టింది. అంబేడ్కర్? కలలను పీఎం ముద్రా యోజన వంటి పథకాల ద్వారా మేము సాకారం చేస్తున్నాము. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం మా ప్రాధాన్యం." అని ప్రధాని పేర్కొన్నారు.

## వందోసారి వరించిన అదృష్టం

కేరళకు చెందిన ఓ వ్యక్తిని అదృష్టం వరించింది. అబుదాబిలో అతడు కొన్న లాటరీ టికెట్‌కు రూ.59.29 కోట్ల(25 మిలియన్ల దిర్హమ్) జాక్ పాట్ తగిలింది. దీంతో రాత్రికి రాత్రే అతడు కోటీశ్వరుడైపోయాడు. కోజికోడ్‌లోని నారిపట్టాకు చెందిన ఆషిక్ పదింజరత్ (39) షార్జాలో రియల్ ఎస్టేట్ రంగంలో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం అబుదాబిలో తీసిన లాటరీ 271వ డ్రాలో అతడు విజేతగా నిలిచాడు. దీంతో అతడి రూ.59.29కోట్ల జాక్ పాట్ దక్కింది. ఈ క్రమంలో ఆషిక్, అతడి కుటుంబ సభ్యులు ఆనందంలో తేలిపోయారు. ఈ లాటరీ మొత్తానికి ట్యాక్స్ కూడా ఉండకపోవడం గమనార్హం. అయితే ఆషిక్ కొన్న వందో లాటరీ టికెట్?కు అదృష్టం వరించింది.

"గత 19ఏళ్లుగా ఆషిక్ యూఏఈలో నివసిస్తున్నాడు. గత పదేళ్లుగా లాటరీ టికెట్?లను కొని తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. లాటరీ గెలిచే వరకు టికెట్లు కొనాలని నిర్ణయించుకున్నాడు. చివరకు ఆషిక్ జాక్?పాట్ కొట్టాడు." అని ఆషిక్ తండ్రి అహ్మద్ తెలిపారు. ఆషిక్ తన కుటుంబ సభ్యులకు తనకు లాటరీ తగలిందని బుధవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం వల్ల వారందరూ సంతోషపడ్డారు. కాగా, ఈ ఏడాది డ్రాలో ఆషిక్ ఆరు టిక్కెట్లు కొన్నాడు. అందులో ఓ టికెట్?ను 1,000 దిర్హామ్స్?కు కొనుగోలు చేశాడు. జనవరి 29న ఆన్?లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్ నంబర్ 456808. ఇదే ఆషిక్?కు అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఈ టికెట్?కే లాటరీ తగిలింది.

**క్రిస్మస్- న్యూ ఇయర్ బంపర్ లాటరీ**

మరోవైపు కేరళ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే క్రిస్మస్- న్యూ ఇయర్ బంపర్ లాటరీ లక్కీ డ్రా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ లాటరీ మొదటి బహుమతి విజేతకు రూ. 20 కోట్ల ప్రైజ్ మనీ లభిస్తుంది. అంతేకాదు మరిన్ని ప్రైజ్?లు కూడా అందుబాటులో ఉన్నాయి. అలాగే రెండో బహుమతి కోటి రూపాయలు, మూడో బహుమతి రూ.10 లక్షలు, నాలుగో బహుమతి రూ. 3 లక్షలు, ఐదో బహుమతి రూ. 2 లక్షల చొప్పున లాటరీ టికెట్ కొన్న విజేతలకు లభించనుంది. ఆరో బహుమతి రూ.5000 అందుతుంది.

## ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ

**న్యూఢిల్లీ :** విద్యార్థుల్లో పరీక్షల భయం పోగెట్టేందుకు పరీక్షల సీజన్‌లో ప్రధాన మంత్రి మోదీ ఏటా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ ఇన్విటేషన్ పలికారు. 'పరీక్షల సీజన్ తిరిగి వచ్చేసింది. పరీక్షా పే చర్చ ఈ ఏడాది కూడా మీ ముందుకొస్తుంది. అయితే ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం. ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు. పరీక్ష పే చర్య కార్యక్రమానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను స్వాగతిస్తున్నా. రండి.. ప్రధాని మోదీతో కలిసి ఒత్తిడిని తగ్గించుకుందాం. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10న ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది' అని తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్టులో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అందరికీ ఆహ్వానం పలికారు. కాగా ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు పరీక్ష పే చర్చ 2025 కార్యక్రమానికి బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గోనున్నట్లు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. వీరిలో సద్గురు జగ్గీ వాసుదేవ్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, 12 ఫెయిల్ నటుడు విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. ఈ పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపేందుకు వస్తున్నారు.

## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం.. పైలెట్లకు తీవ్ర గాయాలు..

వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.

**ప్రమాదానికి కారణమిదేనా..**

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

## కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

**హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.

## అది అన్ని దేశాల బాధ్యత

అక్రమ వలసదారులను స్వదేశాలకు తిప్పి పంపడం కొత్తేమీ కాదని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వివరించారు. బుధవారం 104 మంది భారతీయులను అమెరికా స్వదేశానికి తిప్పి పంపిన నేపథ్యంలో రాజ్యసభలో గురువారం ప్రకటన చేశారు విదేశాంగ మంత్రి. అక్రమ వలసలను అరికట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని జైశంకర్ తెలిపారు. వలసల సమయంలో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపించేస్తోందన్నారు. ఇతర దేశాల్లో తమ పౌరులు చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు తీసుకెళ్లిపోవడం అన్ని దేశాల ప్రభుత్వాల బాధ్యత అని వివరించారు. అక్రమ వలసదారుల తరలింపును అమెరికా కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అథారిటీ- %×జజు% అమలు చేసిందని వెల్లడించారు. తరలిస్తున్న వలసదారుల పట్ల ఎలాంటి అవాంఛిత ఘటనలు జరగకుండా చూసేందుకు అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. "చట్టపరమైన వలసలను ప్రోత్సహించడం, అక్రమ వలసలను కట్టడి చేయడం భారత్, అమెరికా సమష్టి నిర్ణయం. నిజానికి అక్రమ వలసలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దారి తీస్తాయి. అలాంటి పౌరులను చట్టవిరుద్ధమైన కార్యకలాపాల్లోకి దించే అవకాశముంది. తమకు తామే నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. వారిని ట్రాప్ చేసి అమానవీయ పద్ధతుల్లో రవాణా చేయడం, పనిచేయించడం వంటి అవకాశాలు ఉంటాయి. ఇతర దేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటున్న తమ పౌరులను తీసుకెళ్లడం అన్ని దేశాల బాధ్యత. అక్రమ వలసలను కట్టడిపై మా ప్రభుత్వం దృష్టి పెడుతుంది. చట్టబద్ధమైన ప్రయాణం కోసం వీసాలను సులభతరం చేయడానికి మేం చర్యలు తీసుకుంటున్నాం. తిరిగి వచ్చిన వలసదారులు ఇచ్చిన సమాచారం ఆధారంగా బాధ్యులైన ఏజెంట్లు, ఇతరులపై లాఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు కఠినమైన చర్యలు తీసుకుంటాయి."

## కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

-మొదటిపేజీ తరువాయి

కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. ౦౦౦౦90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే

**తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత**

**ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి.**

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ చాలా బలంగా ఉందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు. అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు.

## శిర్డీ వెళ్లే భక్తులకు అలర్ట్

శిర్డీ సాయిబాబా భక్తులకు అలర్ట్. సాయి ప్రసాదాలయం నిబంధనలలో కీలక మార్పులు చేసింది సాయిబాబా సంస్థాన్. మద్యపానం, ధూమపానం, నేర ప్రవృత్తి ఉన్నవారిని అరికట్టేందుకు ప్రసాదాలయంలో టోకెన్ వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది. సాయి దర్శనం తర్వాత ఉచిత భోజన టోకెన్లను అందించడానికి ఏర్పాట్లు చేసింది. గురువారం(ఫిబ్రవరి 6) ఈ నిబంధన అమల్లోకి వచ్చింది. ఇప్పుడు టోకెన్ లేకుండా భక్తులు ప్రసాదాలయంలోని ప్రవేశించలేరని సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గాడిల్కర్ తెలిపారు.

**'రోజుకు 50వేల మందికి ఉచిత భోజనం'**

శిర్డీలోని సాయి బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే భోజనశాలలో రోజుకు సగటున యాభై వేల మంది భక్తులు ఉచిత సాయి ప్రసాదాన్ని తింటున్నారని చెప్పారు గోరక్ష్ గాడిల్కర్. అదే సమయంలో నేర ప్రవృత్తి ఉన్నవారు, డ్రగ్స్ బానిసలు, ధూమపానం చేసేవారు కూడా భోజనశాలలోకి ప్రవేశించి తింటున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు. అందుకే అలాంటివారు భోజనశాలలోకి ప్రవేశించకుండా ఉండేందుకు సాయిబాబా సంస్థాన్ కొన్ని ఆంక్షలు విధించిందని తెలిపారు. "సాయిబాబా దర్శనం అనంతరం బయటకు వచ్చే భక్తులకు సాయి ప్రసాదాలయంలో ఉచిత భోజన టోకెన్?తో పాటు విభూది, బూందీ ప్రసాదాన్ని అందిస్తాం. ఒకవేళ దర్శనానికి ముందే భోజనం చేయాలనుకునే భక్తులకు ప్రసాదాలయంలో ఉచితంగా టోకెన్లు అందజేస్తాం. సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే రెండు ఆస్పత్రుల రోగులు, వారి కుటుంబీకులకు వసతి ఏర్పాట్లు చేస్తాం. అలాగే ఉచిత భోజన టోకెన్లు కూడా ఇస్తాం. శిర్డీకి వచ్చే ఏ భక్తుడూ ఆకలితో ఉండరు." అని సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గాడిల్కర్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలు ఏకగ్రీవం కావాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. పార్టీ విధానాలపై అనుమానాలు ఉంటే, పార్టీలో అంతర్గతంగా చర్చించాలే తప్ప బహిరంగ వ్యాఖ్యలు చేయరాదని అగ్రనేతలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. ఇక, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చిస్తూ... విజయమే లక్ష్యంగా సీనియర్ నేతలు, కొత్త నేతలు సమన్వయంతో సాగాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నేతలు ఒకే మాటపై సాగితేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపును సొంతం చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. కులగణనపై విపక్షాలు అపోహలు సృష్టించే విధంగా ప్రచారం చేస్తున్నాయని, దీనిపై ప్రతి కాంగ్రెస్ ఎమ్మెల్యే నియోజకవర్గ స్థాయిలో దీటుగా బదులివ్వాలని స్పష్టం చేశారు. సీఎల్పీ భేటీ ముగిసిన అనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సభలకు కాంగ్రెస్ హైకమాండ్ నేతలను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామని తెలిపారు. ఇక, ఎమ్మెల్యేలు విందు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంలో తప్పేమీ లేదని అన్నారు.

## కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆయన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూజీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తమ అభిప్రాయాలను యూజీసీకి కూడా తెలిపామని చెప్పారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు జారీ అయ్యాయని... వారిపై అనర్హత వేటు పడాల్సిందేనని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయల్దేరుతామని తెలిపారు.

# వై జంక్షన్ సమస్య సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.

**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 06 ( ప్రజాజ్యోతి ) :** సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళు ృతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పనులు పునరుద్ధరించాలి వినతి పత్రం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి) :**బెల్లంపల్లి లో నిలిచి పోయిన మిషన్ భగీరథ పనులను వెంటనే పునరుద్ధ రించా లిఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పశులేటి వెంకటేష్ డిమాండ్,గురువారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అర్థంతరంగా నిలిచిపోయిన మిషన్ భగీరథ పనులను వెంటనే పునరుద్ధ రించాలని ఎం సి పి ఐ యూ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎం సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పసు లేటి వెంకటేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైప్లైన్ అర్ధంతరంగా ఆపివేయడం వలన ప్రజలునానా ఇబ్బందులు పడుతున్నారు 34 వార్డులలో కొంతమందికి మిషన్ భగీరథ పైప్ లైన్ల కలెక్షన్ ఇచ్చి ఇంకా కొంతమందికి కలెక్షన్ ఈయకపోవడం వల్ల ప్రజలు అసలే ఎండాకాలం దృష్ట్యా ఇబ్బంది పడే ఛాన్సెస్ ఉన్నాయి కావున ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే , అదేవిధంగా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ స్పందించి ఎక్కడైతే మిషన్ భగీరథ పైప్లైన్ కలెక్షన్ ఇవ్వలేదనివెంటనే కలెక్షన్ ఇచ్చి మిషన్ భగీరథ పంపులు నడిచే విధంగా సహకరించగలరని ఎంసిపిఐయు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో 34 వార్డుల ప్రజలను కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపడతామని హెచ్చరిస్తున్నా.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**జైనూర్ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు )మండల కేంద్రంలో ఎమ్మెల్యే కొవ్వలక్ష్మి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గురువారం రోజున సిర్పూర్ యు మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ నాయకులు మార్కెట్ మాజీ చైర్మన్ భగవంతరావు అధ్వారంలో ఘనంగా నిర్వహించారు మండల ప్రెసిడెంట్ తోడ్సం ధర్మారావు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించి శుభకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతరావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు వైస్ ప్రెసిడెంట్ అర్క నాగోరావు మాజీ సర్పంచ్ అత్రం ఓం ప్రకాష్ సలాం రాజేశ్వర్ తోడసం తిరుమన్ రావు మండల నాయకులు పేందూర్ మాధవరావు మడవి బుజ్జి రావు కుమరం భీమ్రావు కన్నక లచ్చు గజానంద్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారులి

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి







**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 6, (ప్రజా జ్యోతి):** పదవ తరగతి విద్యార్థులు వా రి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాను న్న పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా పిలుపునిచ్చారు. సోష ల్ వెల్ఫేర్ , బిసి వెల్ఫేర్ ఆధ్వ ర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ఆది లాబాద్ లో ఫ్రీ మెట్రిక్ వసతి గృహ పదోతరగతి విద్యార్థుల కు నిర్వహించిన ప్రేరణ తరగ తులకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యా రు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. విద్యా ర్థులు ఎలా చదువుకోవాలి, గత పరీక్షలలో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని చ దువు కోవాలని అన్నారు. అ నంతరం పదవతరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవ సరమైన సామాగ్రిని అందజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా బీ సీ అభివృద్ధి అధికారి కే రాజ లింగు, షెడ్యూల్ కులాల అభి వృద్ధి అధికారి బి. సునీత కు మారి,సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్ అయిన తెలుగు కంటే శ్వర్, ఇంగ్లీష్ ప్ర వీణ్, సైన్స్ రమా కాంత్ రెడ్డి, వి ట్టల్, సోషల్ సుశీల , మాథ్స్ మురళీధర్, హిందీ ట చర్లు పా ల్గొన్నారు. సైకాలజీ మోటివేష న్ క్లాస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి ద్యార్థులకు అన్ని సబ్జెక్టులో ఉండే భయం పోయే విధంగా ఎగ్జామ్స్ లో మంచి మార్కులు వచ్చే విధంగా చూడాలని తెలి పారు. ఏ బి సి డి వో, ఏఎస్ డిఓ లు వసతి గృహ సంక్షేమ అధికారులు సిబ్బంది,180 మంది విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు షురూ





- -ఎన్నికల కోడ్ నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు
- -అక్రమంగా మద్యం నగదు తరలిస్తే తప్పదు మూల్యం
- -50 వేలకు మించి నగదు కు నో పర్మిషన్ తీసుకెళ్తే సీజ్
- -సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలి
- -ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి
- -ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- -బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు

**బోథ్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఏ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం నగదు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే 50 వేలకు మించి వెంట నగదును తీసుకువెళ్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే నగదుకు సంబంధించి తప్పనిసరిగా సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికల నియమాలని పాటించాలని తెలియజేశారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా నగలు నగదు లకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు రసీదులు ఉండాలని సూచించారు. ఎవరిని మభ్యపెట్టడానికి వెళ్లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి లో..ప్రజావాణి అర్జీల బహిరంగ విచారణ షురూ







**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 6, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం లో మొదటి సారిగా మండల స్థాయిలో ప్రా రంభం ఆయిన మండలస్థాయి ప్రజావాణి పైలెట్ కార్యక్రమం లో గతవారం, పదిరోజుల నుం డి పిర్యాదు దారులు చెప్పుకు న్న సమస్యలు, అర్జీల పై ఆది లాబాద్ జిల్లాలో భహిరంగ వి చారణ ప్రారంభం అయింది. ప్ర జావాణి అర్జీల పరిష్కారం పై గురువారం ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో బహి రంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, సబ్ కలె క్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వందల సంఖ్యలో పిర్యాదు దారులు పాల్గొన్నారు. వరుస గా ఒక్కొక్క పిర్యాదుదారులు తమ సమస్యను చెప్పటం వెం టనే సంభందించిన అధికారు లు స్పందించటం జరిగింది. గ్యాస్ సబ్సిడీ లాంటి కొన్ని సమస్యలు అక్కడికక్కడే కూ డా పరిష్కారం అయ్యాయి. ఎ క్కువగా రుణ మాఫీ కాక పో వటం, భూమి పట్టా కాకపోవ టం, ఆర్ ఓ ఎఫ్ ఆర్ విరాస త్, ఆసరా పెన్షన్లు, విద్యుత్ స బ్సిడీ,జాతీయ కుటుంబ ప్ర యోజన పథకం రాకపోవటం లాంటి సమస్యలు దరఖాస్తు దారులు చెప్పారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం లో మొట్ట మొదటి సా రిగా ప్రజావాణి మండల స్థా యిలో మన అదిలాబాద్ జిల్లా లోనే ప్రారంభం అయ్యిందని, సమస్యలతో ఉన్న ప్రజలు జి ల్లా కేంద్రానికి, హైదరాబాద్ లాంటి దూర ప్రయాణాలు చేసి సమస్యలు చెప్పవలసిన అవ సరం లేకుండా దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో చెప్పుకు నే అవకాశం మళ్ళీ నెలలో రెం డు సార్లు దరఖాస్తు చేసుకున్న ప్రజలు,అధికారులు ఒకే సారి కలుసుకుని పబ్లిక్ హియరింగ్ (ప్రజా విచారణ) అనేది మొద టి సరిగా వచ్చిన అవకాశమ ని, అందరూ దీనిని సద్విని యోగం చేసుకుని సమస్యల ను పరిష్కరించుకోవాలని సూ చించారు. మండల స్థాయి ప్ర జావాణి పైలెట్ లో మండలం లో 251 మంది దరఖాస్తు పె ట్టుకున్నారు. దీంట్లో సుమారు గా 200 మంది గురువారం బ హిరంగ విచారణలో పాల్గొ న్నారు ముఖ్యంగా ఇందులో ప్రజాపాలన లోని గ్యాస్ సబ్సి డీ, గృహ జ్యోతి 0 విద్యుత్ బి ల్, రుణమాఫీ సమస్యలు, అ టవీ హక్కుల సమస్యలు, రేష న్ ఇంకా పెన్షన్ డిలీట్ సమస్య లు పరిష్కరించారు. ఈ కార్య క్రమాన్ని డిఆర్ డి ఎ పీడీ. ర వీందర్, కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీ హర్ష,సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో దే శంలోని వివిధ ప్రాంతాల నుం చి వచ్చిన సామాజిక కార్యకర్త లు, జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.



## ఎగ్జిట్ పోల్స్ పై బీజేపీ శ్రేణుల్లో హర్షం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో అధిక శాతం ఎగ్జిట్ పోల్స్ బీజేపీ పార్టీకి అనుకూలంగా అంచనా వేయడంతో ఢిల్లీ పీఠం ఖాయమని ఢిల్లీ ప్రజలు బీజేపీ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని లక్ష్మణ చాంద మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుడ్ల రంజిత్, మండల మోర్చా అధ్యక్షుడు నాగుల రాజు అన్నారు. ఢిల్లీ ప్రజలు నరేంద్ర మోదీ న్యాయ కత్వాన్ని కోరు కుంటున్నారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

## గౌడన్నలకు రక్షణ కాటమయ్య కిట్లు



**జన్నారం ఫిబ్రవరి,6 (ప్రజా జ్యోతి):** కల్లు గీసేందుకు తాటి చెట్లు ఎక్కే గౌడన్నలకు కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ గా ఉంటా యని కాటమయ్య రక్షా సెప్టి కిట్ రాష్ట్ర కో అర్డినేటర్ బెల్లం కొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బాదంపెల్లి గ్రామ లో ఇందన్ పెల్లి, కిష్టాపూర్, జన్నారం, పొ న్ కల్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు లక్సెట్టిపేట్ ఎక్సై జ్ సీఐ సమ్మయ్య ఆధ్వర్యం లో కాటమయ్య రక్షా సెప్టి కిట్ల తో ప్రత్యేక నిపుణుల తో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాట క, తమిళనాడు, కేరళ రాష్ట్రా ల్లో అక్కడి గీతా కార్మికులు తా టి చెట్లు ఎక్కేందుకు ఊపయో గిస్తున్న రక్షణ కిట్ల ను పరిశీలిం చిన తర్వాత ఈ కిట్ల పై నిపు ణులను సంప్రదించి ప్రభుత్వం వీటిని తయారు చేసిందని అ న్నారు. తాటి చెట్టు ఎక్కేటప్పు డు గాని దిగేటప్పుడే గాని ప్ర మాదం జరగకుండా ఉంటుం దని అన్నారు. గీతా కార్మికులం దరికి శిక్షణ అనంతరం రక్షణ కిట్ల ను అందజేస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమములో ఎక్సై జ్ ఎస్ ఐ మౌనిక, బాదంపెల్లి గౌడ సంఘం అధ్యక్షులు నా యిని సత్యాగౌడ్, మండల గౌ డ సంఘ అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యద ర్శి పోడేటి రవి గౌడ్, గౌడ సం ఘం జిల్లా నాయకులు బాల సాని శ్రీనివాస్ గౌడ్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఒల్లలా నర్సాగౌడ్, మండల గౌడ సంఘం మా జీ అధ్యక్షులు పరకాల తిరుప తి గౌడ్, వివిద గ్రామాల నుండి వచ్చిన గౌడ కులస్తులు పాల్గొ న్నారు.

## ఈ నెల 10 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ కలవనున్న మాలి సంగం నాయకులు.



**వాంకిడి, ఫిబ్రవరి06( ప్రజా జ్యోతి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం అఖిల భారతీయ మలీమహాసంగం జాతీయ అధ్యక్షులు విలాస్ రావ్ పటేల్ నేతృత్వంలో 30 మంది తో తెలంగాణ ,గుజరాత్, మధ్యాప్రదేశ్, మహారాష్ట్ర,నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన అఖిల భారతీయ మాలి మహా సంగం రాష్ట్ర నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్ లో కలిసి ఘనంగ సన్మానించు మునంట్లు మాలి సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు గురునులె నారాయణ గురువారం ఒక్క ప్రకటన తెలిపారు భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్ర బాయి పులే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన జనవరి 03.01.2025 రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపు కున్నందుకు కృతజ్ఞతగా జాతీయ స్థాయి నేతలతో పాటు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి యువజన మహిళా సంఘాల నేతలు ఈ నెల 9వ తేదీన అదిలాబాద్ లో జరిగే మాలి మహా సమ్మేళన ఎన్నికలలో పాల్గొని అవి పూర్తి అయ్యాక రాత్రి హైదరాబాద్ కు బయలు దేరి 10 వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి నీ కలిసి మహాత్మ జ్యోతి బా పులే దంపతుల చిత్ర పాటలను. బహుకరించి ఘనంగ సన్మ నించ నున్నారు సన్మానించే వారిలో ముఖ్యంగా సావిత్ర పులే వారసులు డా దిలీప్ నెవసే కార్యనిర్వహక అధ్యక్షుడు శివ దాస్ మహజన్ జాతీయ కార్య వర్గ సభ్యుడు బాగవంత్ రావ్ కొట్రాంగే గుజరాత్ అధ్యక్షులు మరియు మధ్య ప్రదేశ్ అధ్యక్షులు మహారాష్ట్ర అధ్యక్షులు, మహిళా భాగం రాష్ట్ర అధ్యక్షురాలు వినోద నాగోసే నూతనంగా ఎన్నుకోబడ్డ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు అదిలాబాద్, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు కావున ఈ కార్యక్రమానికి మాలి సంగం నాయకులు పాల్గొన లని కోరుచున్నా

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది



**దాతల కోరికపై అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం**





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం గురువారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో దాతల కోరికపై బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామ చంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ రత్నం భుజంగరావు మున్సిపల్ కమిషన్ ఆసిఫాబాద్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య: శాంత గోపపిక, కొడుకులు : ప్రశాంత్, ప్రణయ్, కూతుళ్ళు : ప్రశాంతి, ప్రసన్న, అల్లుడు : శ్రీనివాస్, మనుమలు : శ్రీనాథ్, వశిష్ట్, పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 312వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి, కొంకుల రాజేందర్, కేషబొయిన శ్రీనివాస్, రఘు,యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఆదిత్య పరాశ్రీ స్వామీజీ



**గద్వాల ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వాల్మీకి అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం చంద్రశేఖర రావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి,స్వామివారి చరిత్ర పుస్తకాన్ని శేష వస్త్రాన్ని స్వామీజీకి అందజేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**స్పీడ్ నియంత్రణ కొరకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై మక్తల్ సిఐ చంద్రశేఖర్,ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి,ఏఈ ఆర్ అండ్ బి అభిషేక్ రెడ్డి,కాంట్రాక్టర్ మధు వర్మ లతో కలిసి జక్లేర్ చౌరస్తా నుండి కాచ్ వార్ గ్రామ రోడ్డు, మంథన్ గోడ్ క్రాస్ రోడ్,దండు క్రాస్ రోడ్, నల్లజానమ్మ టెంపుల్, మక్తల్ బస్టాండ్ చౌరస్తా, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం క్రాస్ రోడ్,దాసరపల్లి క్రాస్ రోడ్ వరకు మొత్తం రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పార్ట్స్ ని,రోడ్డు మలుపుల దగ్గర, క్రాస్ రోడ్స్ వద్ద, గ్రామాల నుండి ప్రధాన రహదారికి కలిసే చోట ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిఐ చంద్ర శేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు ఎస్పీ గారికి తెలిపారు. నేషనల్ హైవే మరికల్ నుండి కృష్ణ 54 కిలోమీటర్ల వరకు గ్రామాల నుండి ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతి రోడ్డు మార్గాన స్పీడ్ బ్రేకర్లు లేని చోట వేయించాలని, వాటికి వైట్ పెయింట్ తో కలర్స్ వేయించాలని ఎస్పీ గారు సూచించారు. నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాల్లో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ నియంత్రణ కొరకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, మలుపుల దగ్గర రేడియం స్టిక్కర్స్ తో బోర్డ్స్ వేయించాలని హైవే అధికారులకు తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిచి ఉండడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైవే పెట్రోల్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని మిగతా వాహనాలకు ఏలాంటి ఆటంకాలు లేకుండా విజిబుల్ పోలీసింగ్ గా ఉండి విధులు నిర్వర్తించాలని పోలీసులకు తెలిపారు. వాహనాల వేగ నియంత్రణ కొరకు 80 కిలోమీటర్ స్పీడ్ దాటితే చలన్స్ విధించాలని, వాహనదారులకు కనిపించే విధంగా ఇంకా కొన్ని స్పీడ్ నియంత్రణ సూచికలు అవసరమైన చోట వేయించాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల కంటే ఈ సారి ఏకువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజలకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రజలు క్రింది నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. రహదారులపై వాహన దారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సైన్ బోర్డ్స్ ను గమనిస్తూ వెళ్లాలి, ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని,రహదారి పైకి వెళ్లే సమయంలో, రోడ్డు క్రాస్ చేసే సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని,చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని,మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని,మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని,ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని తెలిపారు,త్రిబుల్ రైడింగ్ లో వాహనలు వాహనాలు నడపరాదు, రష్ డ్రైవింగ్ చేయరాదు అని జిల్లాలో ప్రజలందరూ పై నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఏ ఈ ఆర్%డ% బి అభిషేక్ రెడ్డి, ప్రధాన రోడ్డు కాంట్రాక్టర్ మధువర్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు అండగా భరోసా కేంద్రం

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** సమాజంలో వేధింపులకు గురైన అమ్మాయిలు, మహిళలు న్యాయం కొరకు ఎక్కడికి వెళ్ళాలి ఎవరిని సంప్రదించాలనే సందిగ్ధం లేకుండా భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ కాలనిలో ఉన్న భరోసా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భరోసా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అమ్మాయిలు లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు, గృహ హింసకు గురి అయితే భరోసా 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్, 100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ సత్వర న్యాయం, ఆర్థిక, విద్యా సహకారాలు అందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. భరోసా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలు ఉంటారని, పోలీస్ శాఖ, న్యాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. భరోసాలో 43 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో జిల్లాలో 11 బాల్య వివాహాల కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఎవరైనా బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా బాల్య వివాహంలో భాగస్వాములైన వారిని సైతం ఉపేక్షించబోమని చెప్పారు. సంవత్సర కాలంలో అమ్మాయిలు, మహిళలకు అండగా ఉండి మంచి భరోసా కల్పించినందుకు





భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బాధిత అమ్మాయిలకు, మహిళలకు వైద్య పరంగా, న్యాయ సేవా పరంగా, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి కొంత ఆర్థిక సహాయం చేస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కొనియాడారు. సంవత్సర కాలములో మంచి ఫలితాలు సాధించినందుకు సిబ్బందిని అభినందించారు. బాధిత అమ్మాయిలు, మహిళలకు అండగా ఉంటూ వారిలో నమ్మకాన్ని కల్పించి తిరిగి తన దైనందిన జీవన శైలిలో జీవించే విధంగా భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. అంతే కాకుండా భరోసా కేంద్రం సిబ్బంది విద్యాలయాలకు వెళ్లి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అమ్మాయిలకు అవగాహన కల్పించడం, బాధితులు మానసిక క్షోభకు గురి కాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి కేసులు పెట్టే విధంగా వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుం దన్నారు. మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి అయిదు మంది బాధితులకు 36 వేల రూపా యల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు,తాగు నీటి అవసరాలు తీర్చండి

**–నారాయణపూర్ ప్రాజెక్టు నుండి జూరాలకు నీటిని విడుదల చేయండి**

**–కర్ణాటక ముఖ్యమంత్రికి మంత్రులు కృష్ణారావు,శ్రీధర్ బాబు విజ్ఞప్తి**

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి :** తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు జిల్లా జిల్లాకు సాగు,తాగునీటి అవసరాలను తీర్చేందుకు నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని మంత్రులు మంత్రులు జూపల్లి కృష్ణారావు,దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య,నీటిపారుదల శాఖ మంత్రి డీకే.శివకుమార్ లకు వినతి పత్రం అందించారు. పాలమూరు జిల్లా వరప్రదాయని జూరాల ప్రాజెక్టు వేగంగా అడుగంటుతోందని,రోజు రోజుకు నీటి నిల్వలు తగ్గిపోయి నీటిమట్టం పడిపోతుందని,ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు,ప్రజలకు సాగు తాగునీరు అందించే జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం నిరాశ జనకంగా ఉందని,ప్రస్తుతపరిస్థితిలలో ఈ ప్రాంతం సాగు,తాగునీటి కొరతను ఎదుర్కొంటుందని దీంతో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రియదర్శిని జనాలకు ప్రాజెక్టులో ఫిబ్రవరి 4 2025 నాటికి నీటి నిలువ కేవలం 17 టీఎంసీలకుచేరిందని పరిస్థితి ఇలాగే కొనసాగితే నీటిమట్టం డేడ్ స్టోరేజీకి





పడిపోతుందని,పరిస్థితి ఇలాగే కొనసాగితే తాగునీటితో పాటు పంటలకు తీవ్రమైన ఒత్తిడి ఏర్పడుతుందని,పంటలు ఎండిపోయి లక్షలాదిమంది రైతుల జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు.జూరాల ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరు జిల్లాకు వరప్రదాయని అని జవహర్,నట్టెంపాడు,బీమా ప్రాజెక్టు వంటి ప్రధాన ప్రాజెక్టులకు నీటిని అందిస్తూ సాగు,తాగునీటి అవసరాలను తీరుస్తుందని ప్రాజెక్టుల ద్వారా సుమారు 2.5 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి నీరు అందుతుందని,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సుమారు 30 లక్షల మంది తాగునీటి కోసం పూర్తిగా ఈ నీటి వనరు పైనే ఆధారపడి ఉన్నారని,నీటి నిల్వ తగ్గుతుండడంతో గద్వాల్,వనపర్తి,కొల్లాపూర్, దేవరకద్ర,మక్తల్ నియోజక వర్గాల్లో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదన్నారు.సానుకూలంగా స్పందించిన కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రి డీ.కే. శివకుమార్ 4 టీఎంసీల నీటిని విడుదల చేస్తామని భరోసా ఇచ్చినట్లు మంత్రుల బృందం తెలిపింది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి









**-కోడేరు ఆరోగ్య కేంద్రం తనిఖీలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని కోడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని,ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వస్తుంటారని,వారికీ ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారని,ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు ఎన్ని నమోదు అవుతున్నాయని ఆరా తీశారు.నార్మల్ డెలివరీకి అధిక ప్రధాన న్యాయత ఇవ్వాలని ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డ్,ల్యాబ్,టీకాలు ఇచ్చే గది,ఔషధాలను నిల్వ ఉంచిన డ్రగ్ స్టోర్ రూమ్ తో పాటు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి అందుబాటులోలేని సిబ్బంది వివరాల పై ఆరా తీశారు.అనంతరం వైద్య సేవల కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న ఆరోగ్య సేవలపై రోగుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఉన్న వైద్య పరికరాలను తనకి చేసి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా సిబ్బంది అంకిత భావంతో సేవలందించాలని,ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు మరింత సమర్థంగా మార్చాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనఖీలో తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో శివ,ఆర్.ఐ.జంబులయ్య,ఆసుపత్రి సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు ప్రాథమిక విద్యకు పునాదులు





**-ప్రతీ చిన్నారి అంగన్వాడీ కివచ్చేలా చర్యలు చెపట్టాలి**

**-అంగన్వాడి కేంద్రం తనిఖీలో కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి:** అంగన్వాడీలు ప్రాథమిక విద్యకు పునాదులని, ప్రతి చిన్నారి అంగనవాడి కేంద్రానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకస్మికంగా తనఖీ చేసి అంగన్వాడి లో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, గుడ్లు,సన్న బియ్యం నాణ్యతను పరిశీలించి బియ్యంలో ఏమైనా పురుగులు ఉన్నాయా, సరఫరా చేసే సన్న బియ్యం గుణాత్మకంగా ఉందా అనే విషయాన్ని టీచర్ ను అడిగి తెల్సుకున్నారు. సరుకులు సరఫరా చేసే నిత్యావసర నిర్వహణలో పెరుగుదల పెంచేలా చర్యలు తీసుకోవాలని,గుడ్ల పరిణామం చిన్నగా ఉంటే వాటిని తీసుకోవద్దని, గుడ్ల నాణ్యత పై పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటిస్తూ పిల్లలకు అందించే ఆహార పదార్థాలు పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని సరఫరా చేసే వస్తువు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి రోజు అధికారులు తనఖీలు చేయాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చర్యలు చెపట్టి తల్లిదండ్రులకు హాజరు ప్రాముఖ్యతను వివరించి,చిన్నారులు అంగన్వాడికి వచ్చేలా ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని,పిల్లలకు సరైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అంగన్వాడీలో విద్యార్థుల కోసం అభ్యాస కార్యక్రమాలను రూపొందించి వారిలో ఆసక్తిని పెంచేలా పిల్లలు ఏబిసిడి లను,చిత్రాలను గుర్తించడం తెలుగు మరియు ఆంగ్ల గేయాలను ఆలపించడం వంటి విద్య నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.

# బాదిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**రాయపర్తి ,ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి. :**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురు వారంబాధిత కుటుంబాలను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.రాయపర్తి మండలం,మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి రాములు,సతీమణి గాడిపెల్లి సునీత ,ఆపేండిక్స్ తో బాధపడుతూ, చికిత్స అనంతరం,ఇంటి వర్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించినరు.అనంతరం గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఎనగందుల నారాయణ మరణించగా, వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించరు.అనంతరం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కోలా కమలమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించగా, వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.బిఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఇదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల నాయకులు ఉల్లేంగల నర్సయ్య,మాజీ సర్పంచ్ లలితాకుల సుమతి యాదవ రెడ్డి బండ యాదగిరి ఉల్లెంగల యాదగిరి లేత ఆకుల రత్నాకర్ రెడ్డి బోర్ వెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ ఉపాధ్యక్షులు లక్ పతి ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులు వెంకన్న పరుపాటి యాకోబు రెడ్డి కోలా అనిల్ బోనాసి సతీష్ చిర్ర యాకయ్య గాడి పెల్లి వెంకటయ్య సంధి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీరిజర్వేషన్42%ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు



కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలియాదవ్

**కొత్తగూడ ఫిబ్రవరి6( ప్రజజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇవ్వకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందు కృతజ్ఞతలు తెలిపిన కొత్తగూడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చెప్పిందే చేస్తుంది
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మొదటి ప్రాధాన్యత మహిళలకు మరియు రైతులకు కల్పించారు ప్రజా ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఉచిత గృహ జ్యోతి, ఉచిత 500 కే వంట గ్యాస్, సన్న వరి ధాన్యం కు 500 బోనస్, ఉద్యోగ అవకాశాలు కల్పించారు, రైతులకు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పెంపు, గత పది ఏళ్లలో అర్హులైన వారందరికీ ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదు ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారికంగాసర్వే నిర్వహించి కుల గణన చేసి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ప్రకటించారు 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ... నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కు మరియు రాష్ట్ర మంత్రివర్గం కు గౌరవ సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఎమ్మెల్యేలకు బీసీలకు అండగా సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిరు.

# నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద







**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం కలెక్టర్ సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రభుత్వ వైద్య కళాశాల లో విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు న్నికల కోడ్ ముగిసిన అనంతరంఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్, డాక్టర్ కిషన్, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**మంగపేట, ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి ):**ములుగు జిల్లా మంగపేట మండలంలో నేతకాని మహర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు గారి ఆధ్వర్యంలో నేతకాని కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో సుమారు 18 లక్షల మంది నేతకాని కులస్తులము జీవనం సాగిస్తున్నాము అనిఅన్నారు.అనేక కుటుంబాలు కడుబిదరికంలో జీవనం సాగిస్తున్నామని మా జనాభా నిష్పత్తి ప్రకారం ప్రభుత్వాలు మా కులాన్ని గుర్తించి ప్రభుత్వ రాజకీయ రంగాలలో మాకు ప్రత్యేకమైన కోట కేటాయించి అమలుపరచాలని అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది అని అ మాటను ఈ వర్గీకరణ సమయంలో నిలబెట్టుకొని మా కులానికి ఈ అసెంబ్లీ సమావేశాలలోనే మా జనాభా శాతాన్ని పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహారావు, భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షులు జిమ్మిడ నాగేశ్వరరావు, మండల కుల సంఘం నాయకులు బసారి హరికృష్ణ, దీకొండ బాబు, సునారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పంపిణీ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి....**హన్మకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం పలు గ్రామాలకు గురు వారం రోజున పి.వి నరసింహరావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం - పశు పరిశోధన క్షేత్రం, మామునూరు వారి ఆధ్వర్యంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి-అఖిల భారత కోళ్ల పరిశోధన సంస్థ- షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా 30 షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 4 వారాల వయసు గల 1200 పెరటి కోడిపిల్లలు, కోళ్ల గూడు, వాటికి కావలిసిన దాణా తొట్టెలు, నీటి తొట్టెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మండల పశు వైద్యాధికారి డా. మాలతి, డా. పార్థసారథి హాజరై మాట్లాడుతూ ఈ ఉచిత కోళ్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆఫీసర్ ఇన్ ఛార్జ్ %డ% హెడ్ డా. అమరేశ్వరి ,శాస్త్రవేత్త డా. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకంను కుటీర పరిశ్రమగా చేసుకుని వాటి నుండి వచ్చే గుడ్లు తినడంతో పోషకాహార%శీ% పొందుతూ వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు.

## భారతదేశ ఆర్థిక వ్యవస్థ కార్పొరేట్ కనుసైగల్లో కొనసాగుతుంది



సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి.....**దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షేమంలో కొనసాగుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 1.లక్ష 94 లక్షల కోట్ల రూపాయలు అప్పుల తో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కనుసన్నల్లో నడుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ధ్వంసం చేస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు , మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలానికి విచ్చేసిన చాడ మాట్లాడుతూ దేశంలో దారిద్ర దిగువ రేఖకు ప్రజలు నిరంతరం పెరుగుతావుంది కార్పొరేట్ కంపెనీల చేతుల్లో లక్షల కోట్ల రూపాయలు వ్యాపారం సాగుతోంది ప్రజల సంక్షేమం మరిచి ఈ దేశ వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకుని పూర్తిగా రాజకీయ అంతర్గతంగా ప్రేరేపిస్తున్నాయి. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు గుప్త..పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేసే కుట్ర కొనసాగుతా ఉంది. దేశ అభివృద్ధికి ఆటంకంగా కొనసాగుతోంది... ప్రధాని నరేంద్ర మోడీ హిందుత్వ ఏజెండాతో ఇతర మతాలను రెండో శ్రేణిగా కొనసాగుతూ ప్రజల మధ్య రెచ్చగొట్టే విధంగా తన విధానాలను కొనసాగిస్తూ లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం నడుస్తుంది. ప్రజాస్వామ్యాన్ని లౌకికతత్వాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడ కోసం ప్రజలు చైతన్యం కావాలని ప్రజాస్వామ్యాన్ని కొనసాగించేందుకు ప్రజాస్వామ్యవాదులు కదిలి రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంక రెడ్డి కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి రాకముందు వారిచ్చిన హామీలైననుండి రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ , ఆశ, అంగన్వాడిలా వర్కర్స్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బకాయిలను విడుదల చేసి పేదవారిని ఆదుకోవాలని చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయాలని చాడ వెంకటరెడ్డి కోరారు .రాష్ట్రంలో బీసీ జనాభా జన గణన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రజల్లో స్థితి నెలకొన్నని పూర్తి సమాచారాన్ని ప్రజలకు ముందుకు లెక్కలతో సహా.తేవాలని. ప్రజల అపోహలను దూరం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కొత్తకొండ ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న చాలా వెంక టరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు .విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు కొంగల రామచంద్రారెడ్డి.. ఆదరి..రమేష్ మార్పు సంజీవరెడ్డి.. సుంచు కుమారస్వామి రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను పథకాల పేరుతో బలి తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



– ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను పథకాల పేరుతో బలి తీసుకుంటుందని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆరోపించారు.ములుగు జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ మాట్లాడారు. కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వరరావు గత నెల 23న ప్రజాపాలన గ్రామసభలో తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగడం జరిగిందని,చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని పేర్కొన్నారు.ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరితమైన హత్య అని,నిరుపేదల్ని పథకాల పేరుతో బలి తీసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నాడని ఆరోపించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం క్రింద కోటి రూపాయలను ఆ కుటుంబానికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.





**రాయపర్తి ,ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం మైలారం గ్రామంలో కోలా కమలమ్మ గురు వారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకన్న, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బాధ రవి, కోలా కొమురయ్య, కోరం భూపాల్ రెడ్డి, రంగు కుమార్, కోలా రాజు, కోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించిన వారికి చెత్త బుట్టల పంపిణి




**మంగపేట, ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలం కమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి, నీటి పన్నులు కట్టిన వారికి గతంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా వచ్చిన తడి పొడి చెత్త బుట్టలను పంపిణి చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరైనా పన్నులు చెల్లించని వారు ఉంటే వెంటనే పన్నులు చెల్లించి చెత్త బుట్టలను తీసుకెళ్లానని సూచించారు. అందరు పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని కార్యదర్శి కిషోర్ సూచించారు.

## ద్విచక్రవాహనం మొరం టిప్పర్? ఢీ...బైక్ మెకానిక్ తీవ్ర గాయాలు..పరిస్థితి విషమం..!



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామానికి చెంధిన బాషీపాక ప్రవీణ్ వయస్సు 25 సంవత్సరాలు తండ్రి ప్రభాకర్ రోజు వారి కూలి కాగా,బైక్ మేకానిక్ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనం(TS 03 EJ1761)పై వెళ్తుండగా,ఎస్సారెస్పీ కేనాల్ మొరం నింపుకొని తిగారాజుపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న మొరం టిప్పంనంబర్ గల వాహనం ద్విచక్ర వాహనాన్ని డికొట్టడంతో అక్కడికి అక్కడే స్పృహ తప్పిపొయిన గవిచర్ల గ్రామ వాసి బాషీపాక ప్రవీణ్ ను ప్రమాద స్థలంలో ఉన్న స్థానికులు 108 కు ఫోన్ చేయగా హుటాహుటిన వచ్చిన అంబులెన్సులొ ప్రవీణ్ ను వరంగల్ ఎంజిఎం హాస్పటల్ కు తరలించారు. అక్కడి వైద్యులు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ప్రయివేట్ ఆసుపత్రి కి తీసుకెళ్ళలని కుటుంబ సభ్యులకు సూచించగా,కుటుంబ సభ్యులు ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉందని చెప్పడంతో,కుటుంబ సభ్యులు మనో వేదనకు లోనైరు.ఇట్టి విషయం పై సంబంధించిన అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు"ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దిన పత్రిక" ద్వారా వేడుకుంటున్నారు


## ముగ్గురు అభ్యర్థుల నామినేషన్



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం ముగ్గురు అభ్యర్థులు వారి నామినేషన్లను దాఖలు చేసినట్టు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్లు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.

## హుజూర్ నగర్ గ్రీన్ వుడ్ పాఠశాలకు సిబీఎస్ఈ అనుమతి మంజూరు





**-స్కూల్ చైర్మన్ తుమ్మ లూర్దు మరెడ్డి, డైరెక్టర్ సరిత**

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 06: (ప్రజా జ్యోతి):** హుజూర్ నగర్ పట్టణ గ్రీన్ వుడ్ పాఠశాలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ ) ద్వారా అనుమతి లభించింది ఇది తమకు చారిత్రాత్మకమైన విషయమని పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరిత లు అన్నారు. గురువారం సీబీఎస్ఈ గుర్తింపు పొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ టు సెకండరీ ఎడ్యుకేషన్ వరకు గ్రీన్ వుడ్ పాఠశాల సీబీఎస్ఈ కింద గుర్తింపు పొందిందన్నారు. పూర్తిస్థాయి సొంతభవనాలతో, అధునాతనమైన లేబరేటరీలు, పూర్తిస్థాయి కంప్యూటర్ వ్యవస్థ, సిబిఎస్ఈ కి అవసరమైన మౌలిక వసతులు, అత్యున్నతమైన బోధన వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన బోధన సిబ్బందితో ఈ గుర్తింపు సాధ్యమైంది అన్నారు. సీబీఎస్ఈ గుర్తింపుతో ఈ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు, అత్యున్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఈ విషయంలో సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎన్.సి.ఈ.ఆర్.టి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06,( ప్రజాజ్యోతి):** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు ఆమోదించటం హర్షనీయమంటూ గురువారం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బూత్ ఇన్చార్జిలు సంఘాల శంబయ్య , సందాల మధు లు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా నలుగుతున్న ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీలో తీర్మానించి పార్లమెంటుకు పంపడం కాంగ్రెస్ గొప్పతనం అన్నారు. గత ప్రభుత్వాలు వర్గీకరణ పై కాలయాపన చేస్తూ బడుగు బలహీన వర్గాలను అణగదొక్కే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంలో వర్గీకరణ వెంటనే చేపట్టారని అన్నారు. వర్గీకరణ పై సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి వెంటనే నిర్ణయం తీసుకునేలా సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి సందీప్, సందాల క్రాంతి, కోట ప్రసాద్, కారపాటి సైదులు,మీసాల లక్ష్మణ్,రాపోలు నగేష్,దాసరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**-చిట్టెంపాడ్ మాజీ సర్పంచ్ చందు యాదవ్**



**నాంపల్లి, ఫిబ్రవరి,06(ప్రజా జ్యోతి):** మండలంలోని చిట్టెంపాడు లో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు గురువారం స్థానిక తాజా మాజీ సర్పంచ్ అబ్బనబోయిన చందు యాదవ్ చేతుల మీదుగా విజేతలకు షీల్డ్ మరియు రూ. పదివేలు ప్రదానం చేశారు. అనంతరం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని, క్రీడలు శారీరకంగా మానసికంగా పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు అమరవాది యాదయ్య, బుషిపాక రాజీవ్, ఉగ్గపల్లి యాదయ్య మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యల సాధనకు కృషి







**ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రెడ్డి నల్లగొండ పట్టణంలో పర్యటన**

**నల్గొండ ప్రజాజ్యోతి ప్రతినిధి:** విద్యారంగ సమస్యల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లాలో కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలను సందర్శించారు. ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాలను, ప్రగతి, గౌతమి జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాల, జిల్లా ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం(డైట్ ), జిల్లా పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐటిఐ ), ఉర్దూ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయ, అధ్యాపకులు ఎమ్మెల్సీ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు మాట్లాడుతూ విద్యా రంగా ప్రస్తుత పరిస్థితులు వాటిపై తను ఎమ్మెల్సీ గా చేసిన కృషిని వివరించారు. మోడల్ స్కూల్, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ నుంచి హైదరాబాద్ కు పాదయాత్ర, కేజీవిబీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారం కోసం ప్రాతినిధ్యాలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రభుత్వం వెంటపడి సుప్రీంకోర్టులో లాయర్లు నియమించి బదిలీల ప్రక్రియ జరిగేందుకు కృషి, పదివేలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 50 వేల పైచిలుకు ఉపాధ్యాయుల బదిలీలు సాఫీగా జరిగేందుకు కృషి, కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులైజేషన్ కు మద్దతు, ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల నియామకం కోసం మండలంలో ప్రస్తావన ఇలా పలు ప్రభుత్వ ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల సాధనలో ముందుండి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపకులు పలు సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తేగా వాటి పరిష్కారానికి తన వంతుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యల సాధనకు వారి వెంట ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ అధ్యాపక బృందం వారికి మద్దతును తెలియజేశారు.

## యూరియా కు కొరత లేదు... ఏమ్మార్పి కి మించి అమ్మితే పిర్యాదు చేయండి...!

**- మోతాదుకు మించి యూరియా వాడితే పంట దిగుబడి తగ్గుతుంది...!!**

**- ఎ డి ఎ దేవ్ సింగ్**





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 06,( ప్రజాజ్యోతి ):** డివిజన్ లో యూరియా కు ఎలాంటి కొరత లేదని, కావాల్సిన నిల్వలు ఉన్నాయన్నారు డివిజన్ ఏడిఏ భూక్య దేవసింగ్.గురువారం మిర్యాలగూడ మండలంలోని సహాయ వ్యవసాయ సహకార సంఘం,ఎన్ డి సి ఎమ్ ఎస్, పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ఈ యాసంగి సీజన్ కు గాను సహకార కేంద్రాల ద్వారా యూరియా 4173 మెట్రిక్ టన్నులు, మరియు ప్రైవేటు దుకాణా దారుల ద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. అవసరం మేరకు తగినంత యూరియాను పిఎసి ఎస్, ఎన్ డి సి ఎం ఎస్ లలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎమ్మార్పీకి మించి యూరియాను అమ్మినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డీలర్లు అధిక రెట్లకు అమ్మినట్లయితే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. రైతులు యూరియా అధికంగా వాడినట్లయితే పంట అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు బారిన పడి పంట నష్టం జరుగుతుందన్నారు. వాతావరణం లో మంచు అధికంగా ఉండడం వలన పంట పొలాలు పెరుగుదల కొంచెం తక్కువగా ఉందని అలాంటి పంట పొలాలలోమల్టీ న్యూట్రియన్స్ స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించారు. అధిక యూరియా వాడడం వల్ల రోగాల బారిన పడి దిగుబడి తగ్గే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో...వేకువ జామున విద్యార్థి ఇంటి తలుపు తట్టిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో తలుపు తట్టే కార్యక్రమం ప్రారంభం**

**"సంస్థాన్" నుంచే హాస్టల్లో "రాత్రి బస", "తలుపు తట్టే" కార్యక్రమాలు ప్రారంభం**

**విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్న కలెక్టర్ హనుమంతరావు**





**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి) :** వేకువజామున 5 గంటలకు పదవ తరగతి విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ హనుమంతరావు గురువారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వసతి గృహ విద్యార్థుల కోసం రాత్రి బస కార్యక్రమం ఇప్పటికే చేపట్టిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం నుంచి వేకువ జామున విద్యార్థుల ఇంటి తలుపు తట్టే లాంటి వినూత్న కార్యక్రమాలను సంస్థాన్ నారాయణపురం మండలం నుంచి ప్రారంభించారు. దీనితో జిల్లా కలెక్టర్ సంస్థాన్ నారాయణపురం మండలం పై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నట్లుగా తెలుస్తుంది. బుధవారం రాత్రి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని ఎస్సీ బాలుర వసతిగృహంలో బసచేసిన కలెక్టర్ హనుమంతరావు ఉదయం 5 గంటలకే లేచి ప్రక్కనే ఉన్న కంకణాల గూడెం గ్రామానికి వెళ్లారు. అక్కడ చదువులో వెనుకబడిన భరత్ చంద్ర అనే విద్యార్థి ఇంటి తలుపు తట్టి లేపారు. పేద కుటుంబానికి చెందిన భరత్ చంద్రకు తండ్రి లేకపోవడంతో కుటుంబానికి ఆర్థిక అండ లేకపోవడాన్ని కలెక్టర్ తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కూతురుతోపాటు కుటుంబాన్ని తల్లి సాకుతూ పిల్లలను పోషిస్తున్నది. తనకు వచ్చే రెండువేల పింఛన్ డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నది. ఈ విషయం స్వయంగా పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు భరత్ చంద్ర ను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. మంచి ఉద్యోగం సాధించి కుటుంబాన్ని కి అండగా ఉండాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతినెల 5000 రూపాయలను భరత్ చంద్ర కుటుంబానికి అందిస్తానని హామీ ఇచ్చారు. తన వెంట తెచ్చిన కుర్చీని పరీక్షల ప్యాడును పేన్నులను విద్యార్థికి కలెక్టర్ అందించాడు. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**"సంస్థాన్" నుంచే విద్యార్థుల కోసం కార్యక్రమాలు**

రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజన కార్యక్రమాలు, చదువుల పట్ల ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం తెలిసిందే. దీనితో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంస్థాన్ నారాయణపురం మండలాన్ని ప్రత్యేకంగా ఎంచుకొని చదువులలో విద్యార్థులను రాణించేలాగా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. వసతి గృహాలలో సమస్యల పరిష్కారానికి కార్యక్రమాలను చేపట్టారు. జిల్లాలోని 89 వసతి గృహాలలో ఒక్కో అధికారిని నియమించి నెలకు ఒకసారి రాత్రి బస చేసే కార్యక్రమాన్ని గత రెండు నెలల క్రితం ప్రారంభించిన సంగతి తెలిసిందే. గురువారం రోజు మళ్లీ చదువులో వెనుకబడిన పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇంటి తలుపు తట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికోసం ఒక్కొక్క గ్రామానికి ఒక్క అధికారిని నియమించారు. వేకువజామునే విద్యార్థులను లేపి చదువుపై ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనితో జిల్లాలో నూటికి నూరు శాతం పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలన్నారు. రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి స్థానంలో నిలపడానికి జిల్లా యంత్రాంగం పట్టుదలగా పనిచేయాలని కలెక్టర్ హనుమంతరావు సూచిస్తున్నారు.

## ఎస్సీ ఎ గ్రూప్ నుండి పంబాల, మన్నె కులాలను వెంటనే తొలగించాలి



**నకిరేకల్ ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ లో భాగంగా ఏ గ్రూప్ లో చేర్చబడిన పంబాల,మన్నె కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పర్వతం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 4 తేదిన తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం సంతోషకరమని అయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేందుకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఏ గ్రూప్ లో అత్యంత వెనకబడిన కులాల తో పాటు అభివృద్ధి చెందిన మాల ఉప కులాలైన పంబాల,మన్నె కులాలను చేర్చడం చాలా దారుణమని అయన అన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో భారీ సంఖ్యలో ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు పొంది,అభివృద్ధి చెందిన పంబాల,మన్నె కులాల వలన వాటి తో పోటీ పడలేక,ఏ గ్రూప్ లో ఉన్న అత్యంత వెనకబడిన కులాలు ఇంకా వెనకబడి పోతాయని అయన అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎస్సీ ఏ గ్రూప్ లో చేర్చిన అభివృద్ధి చెందిన కులాలైన పంబాల,మన్నె కులాలను తొలగించి మాకు న్యాయం చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య, కళ్లెం నరసింహ, వానరాశి నారాయణ,వానరాశి మత్స్యగిరి,కళ్లెం నాగేశ్వరరావు, వేముల యాదయ్య, పస్తం నగేష్,పర్వతం విజయ్, పస్తం ఆంజనేయులు, కడమంచి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో వ్యవసాయ,సంక్షేమ రంగాలకు నిధులు పెంచాలి :

**సిపిఐ యం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి**



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ,సంక్షేమ రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపులు పెంచాలని సిపిఐ యం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం రేపాకుల వీరస్వామి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్లు,ఫసల్ భీమా కు 3 వేల కోట్ల రూపాయలు గంత కంటే కోత పెట్టడం సరైంది కాదన్నారు. గ్రామీణాభివృద్ధి,సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించే విధంగా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోన,చిన్నం వీరమల్లు,తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ,నర్సింగ్ లింగమ్మ,ఇందిరాల త్రివేణి,శీలం వెంకన్న,ముషిని శంభయ్య,చింతకాయల పర్వతాలు,పాశం వీరబాబు,దుగ్గి వేణు,మీసాల వీరబాబు, గణపవరపు శీను,కిషోర్,ఇంటి తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి, సీఎం దిష్టిబొమ్మల దగ్ధం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ మంత్రి మండలి ఆమోదం తెలుపడంని, అసెంబ్లీలో శమిమ్ అక్తర్ కమిటీ నివేదికను ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లాలోని మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ( ఆంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే మోడీ కనుసన్నల్లో పని చేస్తున్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప వర్గీకరణను చేస్తున్నారని అన్నారు. మాలల భవిష్యత్తును అందక్కరంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే



ఎమ్మెల్సీ ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసి కాంగ్రెస్ ఓటమి కోసం మాలలు పని చేయాలని కోరారు. మాల జాతి ద్వారా రాజకీయ చేస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ లో నోరు విప్పక పోవడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మాల ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లము మాట్లాడుతూ మాలలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. అనంతం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) నాయకులు అలుక కిషన్ దేవదాస్ లు మాట్లాడారు. అంతకు ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు రాస్తారోకో చేసారు. అలుక కిషన్, దేవదాస్, ఉదయ్, నాగరాజు, స్వామిదాస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 100% ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

– కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం మున్సిపల్ అధికారులతో సమావేశమై ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, పారిశుధ్య పనులు, భవన నిర్మాణ అనుమతులు, ఇంజనీరింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100% ఇంటిపన్ను వసూలు చేయాలి. బిల్ కలెక్టర్లు రోజువారీ నివేదికలు సమర్పించాలి. నీటి చార్జీలు వసూలు చేసి త్రాగునీటి సరఫరా మెరుగుపరచాలి. పారిశుధ్య సిబ్బంది ఉదయం 5 గంటలకే విధుల్లో ఉండాలి. శానిటరీ కార్మికులకు అవసరమైన రక్షణ సామగ్రి అందించాలి. భవన నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్‌లో మంజూరు



చేయాలి. మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలి. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఆటలలో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రధానం



– మసుల ఆంజనేయులు

**తాడ్వాయి ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి :** చిట్యాల గ్రామంలో చదువుతోపాటు క్రీడలలో కూడా తగ్గేదేలే అని నిరూపించిన బాలలు. గ్రామంలో యువతతో పాటు బాలలకు కూడా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటలలో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రధానం చేసిన మాసుల ఆంజనేయులు. బాలలలో ఫస్ట్ ప్రైజ్ ,సెకండ్ ప్రైజ్ బహుమతులను పిల్లలకు అందజేశారు. యువతతో పాటు బాలలు కూడా నేటి నుండే క్రీడలలో ప్రావీణ్యం సాధించాలని ఆంజనేయులు తెలిపారు.

## బర్డ్ ఫ్లూ వ్యాప్తి

**– కోళ్ల పెంపకదారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్**

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఇన్ఫ్లుఎంజా) వ్యాప్తి చెందుతుండటంతో కామారెడ్డి జిల్లాలోని కోళ్ల పెంపకదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కోళ్ల రైతులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కామారెడ్డి జిల్లాలో ఈ వ్యాధి ప్రభావం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి సోకకుండా ఉండేందుకు పౌల్ట్రీ రైతులు వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ బూస్టర్లు వాడాలని తెలిపారు. అదనంగా, మహారాష్ట్ర నుండి కోళ్ల రవాణాను నివారించేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద కఠిన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కోళ్ల వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. చనిపోయిన కోళ్లను సరైన పద్ధతిలో పారవేయాలని (ప్రాపర్ డిస్పోజల్) సూచిస్తూ, అనుమానాస్పద కేసుల విషయంలో మండల పశు వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి కే.






సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ ఆర్. దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మళ్లీ మొదలైన వీడిసిల పెత్తనం...?

మాట వినకున్నా, ఎదురు చెప్పినా బహిష్కరణ వేటు
నిజామాబాద్? జిల్లాలో ఉక్కుపాదం మోపిన సీపీ కల్మేశ్వర్..?
ఆయన ట్రాన్స్‌ఫర్ కావడం, పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మళ్లీ వీడీసీలు..?
వీడీసీ వాళ్ళు చెప్పినట్టు వినాల్సిందే..?
చెప్పినట్లు వినని వారికి కఠిన శిక్షలు అమలు..?

**రామారెడ్డి ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి కామారెడ్డి జిల్లాలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ(వీడీసీ)ల పెత్తనం మళ్లీ మొదలైంది. గ్రామ దేవతల జాతర్ల టైంలో అన్ని కులాలను ఒక్క తాటిపైకి తీసుకొచ్చేందుకు గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటైన వీడీసీలు ప్రస్తుతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దళితులు, గిరిజనులపై పూర్తి అధికారం చెలాయిస్తూ, తాము చెప్పిందే శాసనం అన్న రీతిలో ప్రవర్తిస్తున్నాయి. గతంలో సీపీ కల్మేశ్వర్ కఠిన చర్యలు చేపట్టడంతో ఇంతకాలం లో లోపల జరిపిన తతంగం తో ఉన్న వీడీసీ సభ్యులు..? సీపీ ట్రాన్స్‌ఫర్‌తో మళ్లీ తమ ఆగడాలు స్టార్ట్ చేశారు.

**తమ మాట కాదంటే వెంటనే ...?**

కొన్ని గ్రామాలకు చెందిన వీడీసీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ మాట కాదన్నా, తమకు వ్యతిరేకంగా మాట్లాడినా వెంటనే సదరు వ్యక్తులకు దారుణ శిక్షలు విధిస్తున్నారు. ఆర్మూర్ సెగ్మెంట్ పరిధిలోని ఎర్గెట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో కల్లు అమ్ముకునేందుకు గతేడాది వరకు రూ.1.30 లక్షలుగా ఉన్న వేలాన్ని ఈ సంవత్సరం వీడీసీ సభ్యులు రూ.2.50 లక్షలకు పెంచారు. ఇందుకు గౌడ కులస్తులు ఒప్పుకోలేదు. దీంతో తమ మాట కాదంటున్నారన్న కోపంతో కల్లు తాగేందుకు సదరు వ్యక్తుల వద్దకూ ఎవరూ వెళ్లొద్దని గ్రామంలో చాటింపు వేయించారు. ఆదేశాలు పాటించని వారికి రూ. 5 వేల ఫైన్ వేస్తామని హెచ్చరించారు.?

దీంతో 40 గౌడ కుటుంబాలు నెలన్నర నుంచి గీత వృత్తికి దూరంగా ఉన్నాయి. కుటుంబ పోషణ భారంగా మారిందని వీడీసీని వేడుకోవడంతో వేలానికి సంబంధించిన రూ. రూ.2.50 లక్షలతో పాటు కల్లు బంద్ చేయించాక ఏర్పాటు చేసిన నిఘా కోసం ఖర్చయిన రూ.70 వేలు, 'పెద్దల' ఖర్చు మరో రూ.25 వేలు కలిపి మొత్తం రూ.3.45 లక్షలు చెల్లించి కల్లు అమ్ముకోవాలని చెప్పడంతో గీత కార్మికులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

అలాగే గత నెల మొదట్లో వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో 90, 100, 120 గజాల పంచాయతీ ల్యాండ్‌ను అమ్మేందుకు వీడీసీ సభ్యులు అడ్వాన్స్ తీసుకున్నారు. ఈ అమ్మకాన్ని కొందరు వ్యక్తులు వ్యతిరేకించడంతో ఆగ్రహానికి గురైన వీడీసీ సభ్యులు 8 బీసీ కుటుంబాలపై సంఘ బహిష్కరణ శిక్ష విధించారు. వారికి ఎవరూ సాయం చేయొద్దని, పొలం పనులకు







వెళ్లవద్దని, కిరాణ షాపులు, హోటళ్లకు అనుమతించొద్దని హెచ్చరించారు. దీంతో బాధితులు తమకు అవసరమైన వస్తువులను పక్క గ్రామం నుంచి కొనుగోలు చేసుకుంటున్నారు.?

**లోకల్ బాడీ ఎన్నికల్లో తమ మాట నెగ్గించుకునేలా..!**

నిజామాబాద్ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఆర్మూర్, బాల్కొండ పరిధిలోని 221 గ్రామాల్లో వీడీసీల తీరు మొదటి నుంచి వివాదాస్పదంగా మారింది. కల్లు దుకాణాలు, హోటళ్లు, చికెన్, మటన్ షాపులు, కూల్ డ్రింక్‌ల రేట్లను సైతం నిర్ణయిస్తున్న వీడీసీలు వేలం పాట ద్వారా బెల్ట్‌షాప్‌లను కేటాయించే స్థాయికి చేరుకున్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాము చెప్పిన వారినే గెలిపించాలని హుకుం జారీ చేయడంతో పాటు గెలిచిన వారు సైతం తమ మాటే వినాలని ఆర్డర్ వేస్తున్నారు. ఐదేండ్ల కింద తొమ్మిది మంది సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలను వీడీసీలు వసూలు చేశాయన్న ఆరోపణలు వినిపించాయి. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏకగ్రీవం చేయడానికి ప్లాన్ చేసిన వీడీసీలు తమకు ఎవరూ ఎదురు మాట్లాడకుండా కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.





**గత సీపీ ట్రాన్స్‌ఫర్‌తో..!** అసెంబ్లీ ఎన్నికల టైంలో నిజామాబాద్ సీపీగా వచ్చిన కల్మేశ్వర్ సింగనెవార్ వీడీసీలు, సర్వ సమాజ్ కమిటీల పేరుతో చేస్తున్న ఆగడాలు, వారు విధించే శిక్షలను తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 122 మంది వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. దీంతో గ్రామాల్లో వీడీసీ సభ్యుల ఆగడాలు ఆగిపోయాయి. అయితే సదరు సీపీ కల్మేశ్వర్ ట్రాన్స్‌ఫర్ కావడంతో వీడీసీలు మళ్లీ యాక్టివ్ అయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రజలను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు వీడీసీ సభ్యులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇంకా రోజురోజుకు వీడిసిల ఆగడాలు అంతా ఇంతా కాదు, అదేవిధంగా స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా విడీసీ సభ్యత్వం కొరకు పోటా పోటీగా సర్పంచి హోదాతో సమానంగా భావిస్తున్నారు అందుకే గ్రామాలలో వీడీసీల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. అని మేధావి వర్గం భావిస్తోంది వీటిపై ప్రభుత్వం గట్టిగా వేయాలని ఇలాంటి వ్యవస్థను పునరావృతం కాకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## దూపల్లి గ్రామంలో మహాజనసభ.



**రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున మహా జనసభ నిర్వహించారు. సందర్భంగా సొసైటీ చైర్మన్ భూమరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గ్రామ ప్రజలు మరియు సొసైటీ సభ్యుల సహకారంతో అభివృద్ధి పథంలో నడుస్తుంది ఇందుకు గల కారమైనటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సొసైటీ ఖాతాలో మొత్తం నిల్వ ఉన్నటువంటి రుసుము 90 లక్షలకు గాను ఇరవై ఐదు లక్షలు కచ్చితంగా ఉన్నట్టుగాను మరియు 35 లక్షలు బకాయి అమౌంటు ఉన్నట్టు తెలియజేశారు. ఈ సొసైటీ రుసుము ద్వారా నూతనంగా సొసైటీ గోదామును మరియు భవిష్యత్తులో గోదాముకు ఉపయోగపడే ఖాళీ స్థలమును తీసుకున్నట్టు తెలియజేశారు. 116 పైలెట్ గ్రామ సొసైటీలలో దూపల్లి గ్రామం కూడా ఎంపిక కావడం చాలా ఆనందంగా భావిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పల్లె సాయిలు, గంగాధర్, ప్రతాపరెడ్డి, రవికుమార్, రాజకుమార్, వరలక్ష్మి ,జీవన్ రెడ్డి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణిని బాధితుడికి అందజేసిన ఎస్ఐ సాయన్న.



**రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన వినోద్ గత కొద్ది రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ ఎక్కడో పోయిందని రెంజల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెంజల్ ఠానా సిబ్బంది తక్షణమే స్పందించి సి ఈఐఆర్ ఫోటో ద్వారా ట్రెస్ చేసి చరవాణిని కనిపెట్టి భాదితుడికి అందజేశామని రెంజల్ ఠానా ఎస్సై సాయన్న తెలియజేశారు. వారితో పాటు పోలీస్ కానిస్టేబుల్ గణేష్ ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో.



**రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని వీరన్న గుట్ట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ ను స్థానిక ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పాలు గుడ్లు సరైన మోతాదులో ఇస్తున్నారా లేదా అని అంగన్వాడీ టీచర్ కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలింతలకు కూడా అల్పాహారం మరియు బాలమృతం తూచా తప్పకుండా ఇవ్వాలని తెలియజేశారు. అలాగే పిల్లల యొక్క ఎత్తు మరియు బరువులను పరీక్షిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంబాపూర్ గ్రామములో నీటి కటకట






**ప్రజా జ్యోతి ప్రతినిధి, బీర్కూర్ ఫిబ్రవరి 06:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మం డలం సాంబాపూర్ గ్రామంలో నీటి సమస్య గత వారం రోజులుగా కొనసా గుతుంది , ఐన దీని పై అధికారులు స్పందించక పోవడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు, రాబోయే రోజుల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయి, ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు నీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలోనని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీని పై మిషన్ భగీరథ ఏఈ జగదీష్ కు ప్రజా జ్యోతి ప్రతినిధి వివరణ కోరగా,వెంటనే స్పందించిన జగదీష్ , సెక్రెటరీ క్రిష్ణ కుమారి, దగ్గరుండి మరమత్తులు చేయించారు. ఇక పై నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.

## నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి6(ప్రజాజ్యోతి):** బీజేపీ సంస్థాగత మార్పుల్లో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్షులను నియమించారు.అందులో భాగంగా నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడిగా గోలిలింగాల గ్రామానికి చెందిన మడపు శ్రీనివాస్ నియామకం అయినట్లు ఆయన తెలిపారు.ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తామన్నారు. కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గ చూపుతున్నారని అన్నారు. సభ్యత్వాల నమోదులో కూడా మంచి స్పందన ఉందన్నారు.

## వంగ మహేందర్ రెడ్డి నామినేషన్ కు తరలివెళ్దాం

ఎమ్మెల్సీగా గెలిపిద్దాం

మన గొంతుక శాసనమండలిలో వినిపిద్దాం



మెదక్ (ప్రజాజ్యోతి )ఈ నెల 7 వ తేదిన శుక్రవారం నాడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కరీంనగర్ ,నిజామాబాద్ మెదక్ ,ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి పిఆర్ టియు అధికారిక మరియు పలు ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డి నామినేషన్ ను విజయ వంతం చేయాలనీ పిఆర్ టియు మెదక్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ , సామ్యా నాయక్. గౌరవ అధ్యక్షులు దుర్గయ్య లు కోరారు.గురువారం వారు మెదక్ జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా నుండి ఉపాధ్యాయ సోదరులు మరియు మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు , పిఆర్టియు మండల ,జిల్లా రాష్ట్ర బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే కరీంనగర్ పట్టణంలోని పద్మ వినాయక మిని ఫంక్షన్ హాల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు ఈ ర్యాలీలో కూడా అధిక సంఖ్యలో మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా పాల్గొనాలని వారు తెలిపారు.

## డంపు యాడు ఏర్పాటు ప్రభుత్వం నిర్మించుకోవాలి

భాజపా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి) ప్రభుత్వం నల్లవల్లి అటవీ ప్రాంతంలో 152 ఎకరాలలో డంపు యార్డు ఏర్పాటు ఆలోచనను వెంటనే విరమించుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పంతులు హరీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంత ప్రజలు ఇప్పటికే ఇరువైపులా బోరపట్ల, బొంతపల్లి పారిశ్రామికవాడల వాయు జల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారని అలాంటి నర్సాపూర్ ప్రాంతంలో ని పచ్చని అటవీ ప్రాంతమైన నల్లబెల్లి ప్రాంతంలో 150 ఎకరాలలో డంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల నర్సాపూర్ ప్రాంత ప్రజలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున వెంటనే ప్రభుత్వం డంప్ యార్డ్ ఏర్పాటు ఆలోచనను విరమించుకోవాలన్నారు. హైదరాబాదులోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వేస్టేజ్ డిస్పోజబుల్ యంత్రాలను ఏర్పాటు చేసి అక్కడి చెత్తను అక్కడే నిర్వీర్యం చేయాలని అన్నారు. హైదరాబాద్ చెత్తను తతీసుకొచ్చి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల నెత్తిన రుద్దుతామనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం మొండిగా ముందుకెళ్తే భాజపా తరఫున ఉద్యమం తీవ్రతరం చేసి డంపియాడు ఏర్పాటు పనులు అడ్డుకుంటామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి డంపు యార్డ్ ఏర్పాటు పనులు అడ్డుకుంటామని అవసరమైతే ఈ అంశాన్ని పార్లమెంట్లో రఘునందన్ రావు లేవనెత్తి పచ్చని అటవీ ప్రాంత దుర్గంధంతో ఎడారిగా మారకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు భాజపా సీనియర్ నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 6 : లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం నడుస్తుందని సంఘం చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి తెలిపారు గురువారం మహమ్మద్ నగర్ గేట్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం మహాజన సభ సంఘం అధ్యక్షులు బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సంగం ఈ వార్షిక లావాదేవీలను సభకు వివరించారు అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ కోటి రూపాయల పైగా లాభాల బాటలో నడుస్తున్న అన్నారు సొసైటీ రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు సహకార సంఘం సేవలు రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గతంలో అసైన్డ్ భూమి రుణాలు ఇవ్వలేమని ఇప్పుడు వచ్చిన జీవ ప్రకారం కొత్త రుణాలను అందిస్తున్నామన్నారు చిన్న తరహా పరిశ్రమకు నాలుగు లేదా ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు 30 లక్షల వరకు రుణాన్ని పొందవచ్చని సూచించారు సంగం సభ్యులు రైతుల సూచనల మేరకు రెండు లక్షల వరకు ఉన్న ఖాతాదారులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు వెంటనే రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని అలాగే గోదాంలు నూతనంగా నిర్మించిన సంఘం భవనానికి వ్యవహార కూడా తదితర అంశాలపై తీర్మానించారు తాను మూడు పర్యాయాలు సంఘం అధ్యక్షులుగా కొనసాగాలని ఫిబ్రవరి 14 పదవీకాలం పూర్తుందని 15 సంవత్సరాలు తనను ఆదరించిన సంఘం సభ్యులకు రైతులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు సంఘం అభివృద్ధికి తాను ఎప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డి సి సి బి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ సొసైటీ వైస్ చైర్మన్ చిన్న రెడ్డి సొసైటీ డైరెక్టర్ రాయగిరి రాములు రమేష్ గుప్తా పోచయ్య మల్లేశం సిబ్బంది దుర్గా గౌడ్ సుధాకర్ విష్ణు సొసైటీ పరిధి రైతులు మైపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి వీరారెడ్డి రఘు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



కోహెడ, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి): గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో గురువారం 10 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గామ ఫౌండేషన్ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం కొంకటి అరుణ, ధనరాజ్ సమన్వయాన్ని అందించగా, ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ చెట్కూరి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, గామ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గామ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# కలెక్టర్ సార్ పారిశ్రామికవేత్తలను జర ఆదుకోండి సార్...










- కొండాపూర్ ఐ పి టి జి ఐ ఐ సి పారిశ్రామికవేతల ఆవేదన
- టి జి ఐ ఐ సి లో ఎత్తయిన రోడ్లు నిర్మాణం చేయడంతో ఒక్కో పరిశ్రమ 15 నుంచి 35 ఫీట్ల లోతులో ఉండిపోయాయి
- పరిశ్రమలకు బేస్మెంట్ నిర్మాణం చేస్తుండగా మట్టి నింపుటకు ఇబ్బందికరంగా మారుతుందని పలు పారిశ్రామికవేత్తల ఆవేదన
- గతంలో స్థానిక తాసిల్దార్ ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, తో కలిసి పారిశ్రామికవేతలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు
- జిల్లా కలెక్టర్ స్పందించి టి జి ఐ ఐ సి పారిశ్రామికవేతల సమస్యలు తీర్చాలని కోరుతున్నారు

మనోహరాబాద్, ఫిబ్రవరి 06 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లాలో రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న మనోహరాబాద్ మండలంలోని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొండాపూర్ ఐ పి,ప్రభుత్వ భూములను టి జి ఐ ఐ సి కి అప్పగించింది. దీంతో అప్పటి ప్రభుత్వం రైతులకు 10 లక్షల 50 వేల రూపాయలు ఎకరాకు ముట్ట చెప్పింది. సర్వేనెంబర్ 129 132 లో గల ప్రభుత్వ భూమి 191 ఎకరాలు పరిశ్రమలకు కేటాయించింది. ఇదిలా ఉండగా రెండు సంవత్సరాల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిబంధనలు విధిస్తూ పారిశ్రామికవేత్తలకు భూములు అప్పజెప్పింది. అయినా ఇక్కడ పరిశ్రమలు స్థాపించాలంటే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించలేక పోతు పనులు చేస్తున్నారు. విషయానికి వస్తే వీటివల్ల టి జి ఐ ఐ సి వారు 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం తో పాటు పరిశ్రమలకు బీటీ రోడ్లు భారీ ఎత్తు మీద నిర్మాణం చేయడంతో పరిశ్రమలు స్థాపించాలంటే 15 నుంచి 35 పీట్ల లో తులో నిర్మాణం చేయాల్సి వస్తుందని పారిశ్రామికవేత్తలు మీడియాతో చెప్పుకొచ్చారు. పరిశ్రమలకు అవసరమైన వసతులు కల్పించేందుకు గతంలో మట్టి ఇతర మెటీరియల్ తెచ్చుకోవడం కోసం అనుమతులు పొందటానికి స్థానిక తాసిల్దార్, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి,తో కలిసి కొండాపూర్ ఐ పి,పారిశ్రామిక వాడలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన మట్టిని రాత్రి వేళల్లో కాకుండా ఉదయం పూటనే మట్టిని సమకూర్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు సమీక్ష సమావేశంలో ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి,తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పారిశ్రామికవేతల సమస్యలు పరిష్కరించాలని పలు పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. మట్టితో పాటు ఇతర అనుమతులు పొందటానికి జిల్లా కలెక్టర్ ఆదేశించి మరొక్కసారి అధికారులతో కొండాపూర్ ఐ పి,పారిశ్రామికవాడలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. మైనింగ్ అనుమతి కోసం దరఖాస్తు చేసి నెల రోజులు గడిచిపోతున్న మైనింగ్ ఏడి రిటైర్మెంట్ కావడంతో పరిశ్రమలు మధ్యలోనే నిర్మాణాలు ఆగిపోయాయని పారిశ్రామికవేత్తలు దిగులు చెందుతున్నారు. ఒక పరిశ్రమ పూర్తి అయితే 10 -20 కుటుంబాలు బ్రతుకుతాయని టీ పాయింట్ నుంచి మొదలుకుంటే పరిశ్రమలు పనిచేసే వ్యక్తి కుటుంబాల వరకు జీవన ఉపాధి కలుగుతుందని అందరికి తెలశిన విషయమే. కలెక్టర్ గారు పారిశ్రామికవేతల సమస్యలు జర చూడండి సారు. చుట్టు పక్కల గ్రామాల వారు ఐ పి కొండాపూర్, పరిశ్రమలు ఎపుడు స్థాపిస్తారు అని మాకుటుంబాలు ఎదురు చుస్తునారు.గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్కు తెలుపుకుంటున్నారు.

# డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ రాస్తారోకో









**అఖిలపక్షం ఆధ్వర్యంలో నర్సాపూర్ బంద్**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)గుమ్మడిదల మండలం ప్యారా నగర్ లో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు వ్యతిరేకిస్తూ నర్సాపూర్ లో బారాస,భాజపా నాయకులు గురువారం రోడ్డెక్కారు.నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద బైఠాయించి.మానవహారం రాస్తారోకో నిర్వహించారు.దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

**ఇది మరొక లగాచర్ల:-ఎమ్మెల్యే**

అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి పేర్కొన్నారు.ప్యారా నగర్ లో నిర్మిస్తున్న డంపింగ్ యార్డును తీవ్రంగా వ్యతిరేకిస్తూ బుధవారం రాత్రికి రాత్రి నాయకులను,ప్రజలను బంధించి పోలీస్ నిర్బంధంలోకి తీసుకోవడం జరిగింది.పోలీస్ పహారాలు 144 సెక్షన్ లో ఉంచినందున దానికి నిరసనగా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్యారా నగర్ కొత్తగూడెం చుట్టుపక్కల అడవి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల నల్లవల్లి, కొత్తపల్లి,నాగిరెడ్డి గూడ,గుమ్మడిదల,గ్రామాలకు సంబంధించినటువంటి రైతులకు, పంటలకు,నష్టం జరిగి గాలి కాలుష్యం నీటి కాలుష్యం పెరిగిపోయి దుర్వాసన వెదజల్లుతుంది.పోలీస్ పహారాలో ఉన్నటువంటి గ్రామాలను నిర్బంధం నుండి విముక్తి చేయాలని,మరొక లగాచర్ల లాగా ప్రభుత్వం ప్రజల పట్ల నడుచుకుంటుందన్నారు.


**డంపింగ్ యార్డ్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం:-వాల్లస్ మల్లేష్ గౌడ్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్యారానగర్లో చేపడుతున్న డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్క గ్రామాలతో పాటు నర్సాపూర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ఏర్పడుతుంది.ఆ ప్రాంతం నుండి వచ్చే నీరు వలన నర్సాపూర్ రాయరావు చెరువు కలుషితమై సాగు,త్రాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.కలుషితమైన నీటి వలన చెరువులోని చేపలు మృత్యువాత పడతాయి.నర్సాపూర్ అటవీ ప్రాంతంలోనీ వన్యప్రాణులకు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి లేకపోలేదు.అటువంటి చెత్తను హైదరాబాదు నుండి ప్యారా నగర్ లో డంప్ యార్డును ఏర్పాటు చేయడానికి ఖండిస్తూ నర్సాపూర్ స్వచ్ఛందంగా బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

**డంపు యార్డును విరమించుకోవాలి: సంఘసాని సురేష్**

రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిర్ణయం తీసుకుందో హైదరాబాద్ మహానగరం చెత్త మొత్తం పచ్చటి పొలాల నడుమ ప్యారా నగర్లో డంపును ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి ఏమాత్రం తగదని మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ అన్నారు.డంప్ యార్డ్ వలన నర్సాపూర్ చెరువు మురికి నదిగా మారుతుంది.దానివలన నర్సాపూర్ చుట్టుపక్కల గ్రామాలలో నీటి కలుషితమై చేపలు మృత్యువాత పడి, మూగజీవాలతోపాటు, మనుషులకు కూడా ప్రాణాపాయం పొంచి ఉంది.ఇప్పుడు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం డంపియార్డును నిర్మిస్తుందో దాన్ని విరమించుకోవాలని అఖిలపక్షం,మరియు భాజపా డిమాండ్ చేస్తుందన్నారు.

## ఉత్తంకుమార్ కు లేఖ రాసిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు





చిన్నకోదూర్ , ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):మండల పరిధి చిలకల పల్లి గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించాలని వారికి ప్రత్యేక పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్యాకేజీలు ఇవ్వాలి. నీటి భారీ పారదల శాఖ మంత్రికి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు లేఖ రాశారు. గ్రామంలోని చుట్టూ కాలేశ్వరంలో భాగంగా అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న కొచ్చగుట్టపల్లి గ్రామంలోని 14 కుటుంబాలను నిర్వాసితులను గుర్తించి ప్యాకేజ్, ఆర్ డి ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టమన్నారు. దీనిని పక్కనే 50 మీటర్ల దూరంలో చిలకలపల్లి గ్రామం కూడా ఉందని లేక లో పేర్కొన్నారు. ఈ గ్రామాన్ని అప్పటి ఎఫ్ ఆర్ ఎల్ లో రెండు ఇండ్లు నాలుగు కుటుంబాలు మాత్రమే ముప్పుకు గురి కావడంతో ఆర్డిఆర్ ప్యాకేజీ ఇవ్వడం జరిగిందన్నారు... ప్రస్తుత మదనపు టీఎంసీ పంప్ పనులలో భాగంగా బ్లాస్టింగ్, డంప్ యాడు గ్రామం 3వైపులు అన్నపూర్ణ రిజర్వాయర్ నీళ్లు ఉండడంతో ఇండ్లకు నీళ్లు చేరడం, సరే అనే సెల్ సిగ్నల్స్ తీసేయడంతో రవాణా సౌకర్యం లేదు. ఇలా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి రావడం జరిగిందని. ఈ లేఖ ద్వారా తమరు దృష్టికి తీసుకెళు తున్నామన్నారు. గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆర్. అడ్ .ఆర్ కమిషనర్ గారికి ఈ విషయంపై లేక కూడా రాశామన్నారు... కావున ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని చలకలపల్లి గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించి నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ ఆర్డిఆర్ కాలనీ నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఉత్తంకుమార్ రెడ్డి గారికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గత 17 రోజులుగా నిరాహార దీక్ష ధర్నా చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించి చిలకలపల్లి గ్రామస్తులను వెంటనే ఆదుకోవాలని కోరారు. గతంలోనే ఆర్ .అండ్.ఆర్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆర్ .అండ్ .ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి తో హరీష్ రావు ఫోన్లో మాట్లాడి విషయాని ఉత్తంకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు..

## సిద్దిపేట ప్రాంత రోడ్డు ప్రాజెక్టుల పారకపు నీటి కాలువలు మిగులు పనుల ను డబ్బులు ఇవ్వకుండా అడ్డుకుంటుంది కాంగ్రెస్సే!



చిన్నకోదూర్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):సిద్దిపేట ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు పనులను నీటిపారుదల కాలువల పనులను ముందుకు పోకుండా డబ్బులు కేటాయించకుండా అడ్డుపడ్డది. కాంగ్రెస్ అని బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయకర్త పాల.సాయిరాం.మండల పరిధిలోని విఠలాపూర్ రంగాయపల్లి గ్రామాలలోని .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,సాయిరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన. తర్వాత అప్పటికే నిధులు కేటాయించి సిద్దిపేట నియోజకవర్గంలో రవాణా సౌకర్యార్థం రోడ్లు రైతులకు సాగునీరు అందించడానికి నీటి కాలువలు నడుస్తా ఉంటే .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క నిధులను అర్ధాంతరంగా వేరే చోటికి మళ్ళించి. అభివృద్ధి జరగకుండా అడ్డుపడడమే కాకుండా బిఆర్ఎస్ను నిందించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చేస్తున్నాడని ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజులలో ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం తప్పదని స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ,ముదిరాజ్ కొండం రవీందర్ రెడ్డి, కాముని ఉమేష్ చంద్ర,ఇట్టబోయిన శ్రీనివాస్, గుండెల్లి వేణు, మధుసూదన్ రెడ్డి ,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట నుండి రామ,శివ లక్ష లిఖిత నామ పత్రాలు అందజేత



సిద్దిపేట ప్రజాజ్యోతి :హరిహర లిఖిత మహాయజ్ఞం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన నిర్వహించారు. అందులో భాగంగా గురువారం సిద్దిపేట చుట్టు ప్రక్కల గ్రామాల నుండి లక్షకు పైగా రామ,శివ నామాలు లిఖించిన పత్రాలను నాసర్ పుర హనుమాన్ దేవాలయంలో సీతారామాంజనేయ సేవా సమితి వారు సేకరించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కి దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం జరుగుతున్న లిఖితయజ్ఞంలో పాలుపంచుకోవడం ప్రతి భక్తుడు భక్తితో లిఖించి అందించడం వారి భక్తికి నిదర్శనం అన్నారు. అనంతరం రామకోటి రామరాజును సీతారామ సేవా సమితి వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పెందోట శ్రీనివాస చారి, బోనాల శ్రీనివాస్, అయిత శ్రీకాంత్, జాప మధు, కాసోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులను మించిన జీవనశైలి వ్యాధులు

**- వీటి నివారణకు ప్రో హెల్త్ సర్వీస్‌తో ముందడుగు**
**- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి**
**- అపోలో హాస్పిటల్స్ ఎల్సాకాన్ 2025**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):** జీవనశైలితో వచ్చే వ్యాధులు అంటువ్యాధులను మించిపోయాయని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు.అపోలో హాస్పిటల్స్, ఈసీఎంఓ సొసైటీ ఆఫ్ ఇండియా,సొసైటీ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ తో కలిసి హైదరాబాద్ మాదాపూర్ లోని హెూటల్ వెస్టిన్ లో రెండు రోజుల పాటు అత్యాధునిక క్రిటికల్ సర్వీస్, ఈసీఎంఓ ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్ పై శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనశైలిలో వచ్చే వ్యాధులను




త్వరగా గుర్తించగలిగితే నివారించవచ్చన్నారు. ప్రో హెల్త్ సర్వీస్ అనేది ఈ రోగాలు తీవ్రమయ్యే ముందే గుర్తించడానికి అపోలో హాస్పిటల్ తీసుకున్న ముఖ్యమైన ముందడుగు అన్నారు. అపోలో హాస్పిటల్ అందరికీ ప్రపంచ స్థాయి వైద్యం అందించడానికి కట్టుబడి ఉందన్నారు. హాస్పిటల్స్ ఎల్సాకాన్ 2025లో దేశ, విదేశాల నుంచి వందకు పైగా ఈసీఎంఓ నిపుణులు ఈ శిక్షణ సమావేశానికి హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి మూడు వందల మంది వైద్య విద్యార్థులు శిక్షణ తీసుకున్నారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్ పొందారు.ఈసీఎంఓ అనేది ఒక ప్రత్యేక వైద్య పరికరం. ఇది తీవ్రమైన గుండె,ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న అత్యవసర రోగులకు ఉపయోగిస్తారు.అపోలో హాస్పిటల్, జూబ్లీ హిల్స్ ఈ ఈసీఎంఓ చికిత్సలో అగ్రగామిగా ఉంది.అంతర్జాతీయ ఈసీఎంఓ గుర్తింపు సంస్థ ఈఎల్ఎస్ఓ ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్ పొందిన హై వాల్యూమ్ సెంటర్ ఇది. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ తెలంగాణ రీజియన్ సీఈవో వీ తేజస్వి రావు తదితరులు పాల్గొన్నారు.

# సెల్లార్లు తవ్వి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బిల్డరు

**పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు**
**ప్రమాదాలు జరుగుతూనే హడావుడి చేస్తారా?**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్ గేట్ నెంబర్ 1 పక్కకు దాదాపు ఒక సంవత్సరం నుంచి సెల్లార్ తవ్వి నత్తనడకన పని చేస్తున్నాడు ప్రజలకు సంబంధించిన 30 ఫీట్ల రోడ్డు దాదాపు 15 ఫీట్ల వరకు సెల్లార్లోకి పడిపోయింది పడిపోయిన స్థలంలో డ్రైనేజీ పైపు కూడా ఉన్నది నిత్యం వేలాదిమంది తిరిగే ఈ రోడ్డులో ముఖ్యంగా పొద్దున్నే స్కూల్ బస్సులు చిన్న చిన్న పిల్లలను తోలుకొని చిన్నారి పిల్లల తల్లి దండ్రులు స్కూటీ ల మీద పిల్లలను స్కూళ్లకు దించి వస్తుంటారు ఇదే రోడ్డు గుండా ఎక్కడైతే సెల్లార్లోకి రోడ్డు పడిపోయిందో అక్కడ ఎలాంటి సేఫ్టీ లేదు ఒక పచ్చ బట్ట కట్టినారు తెలియక రోడ్డు ఉందనుకొని వెళ్లినచో బస్సు సెల్లార్ లోకి పడిపోయే అవకాశం ఎంతైనా ఉంది ఎంతో మంది ప్రజలకు ప్రాణహాని జరిగే అవకాశం కనిపిస్తుంది అని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మిద్దెల మల్లారెడ్డి తెలియపరుస్తున్నాడు.ఇప్పటికైనా జోనల్ కమిషనర్ తమ కుర్చీని విడిచి ప్రజలలో తిరిగి ఎక్కడైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సెల్లార్ లను వెంటనే కూడిపేసి ప్రజలకు న్యాయం చేయగలరని



నేను జోనల్ కమిషనర్ ని డిమాండ్ చేస్తున్నాను మరియు పక్కనే ఐదంతస్తుల బిల్డింగ్ కూడా ఉంది ఆ బిల్డింగు ప్రహరీ గోడ కూడా సెల్లార్ లోకి పడిపోయింది ఇట్టి బిల్డింగ్ కు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున వెంటనే పరిశీలించి బిల్డర్ పైన చర్య తీసుకుని సెల్లార్ ను పూడ్చివేయగలరని కోరుతూ గత మూడు నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో సెల్లార్ లో పడి ముగ్గురు చనిపోయిన విషయం కూడా తమరికి తెలుసు మరియు ఇతనికి సెల్లార్ అనుమతులు ఉన్న కానీ సెల్లార్ కు సంబంధించి అతని ప్లాటు చుట్టూ 10 ఫీట్లు వదిలి సెల్లార్ తోవ్వాలి కానీ ఒక



ఇంచ్ కూడా వదలకుండా తోవ్వాడు ఇన్ని విధాల నష్టం జరుగుతుంది కాబట్టి ప్రమాదాలు జరగక ముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదం జరగకుండా నిలుపుదల చేసిన వారే న్యాయమైన అధికారి అని ప్రజలు కోరుతున్నారు కావున జోనల్ కమిషనర్ గారు వెంటనే పరిశీలించి తగు చర్య తీసుకోగలరని బిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మరియు ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి



**జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**కెపిహెచ్బి కాలనీ 5వ పేస్ లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలములో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్దకు ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తూ ఉన్న సుమారు 4, 5 లక్షల జనాభాకు రోగాలు వస్తే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీ అని గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. పేద మధ్యతరగతుల ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రవేట్ ఆసుపత్రి చికిత్సకై వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గం లో భవన నిర్మాణ కార్మికులు, వాచ్మెన్లు, చిరు వ్యాపారస్తులు, చిన్న చిన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసుకునేవారు, రిక్షా కార్మికులు, జిహెచ్ఎంసి కార్మికులు, ఇండ్లలో పని చేసుకునేవారు ఉన్నారని వారిని ఆరోగ్యపరంగా ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యతని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో శిలాఫలకం తో శంకుస్థాపన చేసి 9 నెలలలో ఆసుపత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హరీష్ రావు ప్రజలను మభ్యపరిచారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి చేస్తున్నారని, ఈ ఆసుపత్రి స్థలము కబ్జాకి గురి అవుతుందని అన్నారు. పేదలకు కేటాయించిన ఈ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసినా, ప్రభుత్వం అమ్ముకుంటామన్నా జనసేన పార్టీ ఊరుకోదని ప్రజల తరఫున తాము పోరాడుతామని అన్నారు. అవసరం అయితే నిరాహార దీక్ష చేస్తామని ఈ సమస్యను తాను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు డివిజన్, ప్రెసిడెంట్లు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ధారూర్ లో ఆధార్ సేవలు పున ప్రారంభం.

**- తాహసిల్దార్ షాజిదా బేగం.**
**డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్.**

**ధారూర్ ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి) :** మండల తాహసిల్దార్ కార్యాలయం పక్కన గల ఆధార్ కేంద్రాన్ని గురువారం నాడు మండల తాహసిల్దార్ షాజిదా బేగం డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్ సందర్శించారు.గత మూడు నాలుగు నెలలుగా మూతపడిన ఆధార్ కేంద్రంలో గల సాంకేతిక సమస్యను ఈడిఏం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు.నూతన ఆధార్ కార్డుకు ఎలాంటి రుసుము లేదు. ఆధార్ కార్డులో ఏవైనా సవరణలు ఉన్న ఎడల వంద రూపాయలు రుసుము గలదు.అని ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు ఇట్టి ఆధార్ కేంద్రం తెరవబడును అని కావున మండల ప్రజలు నేటి నుండి ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోగలరనిఆధార్ సేవల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిపిన ఎడల,ఆధార్ కేంద్రాన్ని సీజ్ చేయబడునని ఆధార్ కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు.

# రెడ్డి కులస్తులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**తీన్మార్ మల్లన్న పై జగద్గిరిగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నాయకులు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**ఎమ్మెల్సీ, జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) రెడ్డి కులస్తులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న తీరును నిరసిస్తూ గురువారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ గర్జన పేరిట నిర్వహించిన సభలో రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడారు. కొంతకాలంగా టీవీ కార్యక్రమాల్లో సామాజిక మాధ్యమాల్లో పలు స మావేశాల్లో రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న అనుచత వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో అన్నికులాల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా



కలిసిమెలిసి జీవించే ప్రజల మధ్య తన రాజకీయ లబ్ధి కోసం అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రెడ్డి సామాజికవర్గంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గుజ్జుల బాబు రెడ్డి, తిరుమల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, ఎస్ లక్ష్మారెడ్డి, కే నరసింహారెడ్డి, అనంతరెడ్డి, పి సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, పున్నారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన బోయినపల్లి మార్కెట్ కమిటీ



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్. 6(ప్రజా జ్యోతి).:** సికింద్రాబాద్ బోయినపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించింది. ఈ నేపథ్యం లో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్,సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ మేరకు గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఇంచార్జి,రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను బోయినపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు మంత్రులను మర్యాదపూరకగా కలిస్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మంత్రులతో మాట్లాడుతు.. మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమపై నమ్మకంతో ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తామని మంత్రులకు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెలతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకన్న , మార్కెట్ పాలకవర్గం సభ్యులు ప్రభాకర్ ,సాయిశరత్,సంతు జూలియస్,నల్లోల రాజేందర్, కృష్ణారెడ్డి,దుర్గేష్ గౌడ్,ఆకాశ్ రెడ్డి,,ఎజాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**దోమ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ మరియు కార్యకర్తల సమక్షంలో మోత్కూర్ గ్రామ వాసి అయిన పుల్ల అంజిలయ్య మరియు చెంచు కాలనీ లక్ష్మమ్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. .ముఖ్యమంత్రి సహాయనిది అనేది పేదలకు క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో



వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్,ఎడ్ల రాములు,ఇంద్రసేన్ అడ్వకేట్,గుండుమల్ల మొగులయ్య,ఎర్ర ఇస్వయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):** వికసిత్ భారత్ బడ్జెట్ లో భాగంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ లో కేంద్ర బడ్జెట్ పేదల బడ్జెట్ 2025 – 2026 కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది,అందులో భాగంగా గురువారం మియాపూర్ పరిధిలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీనియర్ నాయకులు పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,బీజేపి ఓబీసీ అర్బన్ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, బీజేపి రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ కలివేముల మనోహర్,రంగారెడ్డి జిల్లా గీత సెల్ కన్వీనర్ టి రవి గౌడ్,ఎస్టి మోర్చా జిల్లా జనరల్ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్,డివిజన్ మాజీ అధ్యక్షులు ఆకుల మహేష్, మాణిక్యరావు,రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యులు చాడ కిరణ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు సురేష్ ముదిరాజ్,కోడెల ప్రసాద్ రాఘవేంద్ర, మన్యం,డేవిడ్,వెంకట్ శీను,రాము,రాహుల్ , మహేష్ యాదవ్,ముఖేష్ గౌడ్, భాషా పతి,చందు నాగేశ్వరరావు,సూర్య నాయక్, అప్పారావు,ప్రభాకర్, రమేష్ అన్న,అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు కిడ్డీ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి ..



**సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ . 6(ప్రజా జ్యోతి ).:** పాటశాలలో చదువుకునే విద్యార్థులు ఆదర్శ్ బ్యాంకు లో కిడ్డీ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బోయినపల్లి బ్రాంచ్ మేనేజర్ K . బ్రహ్మానందం అదనపు మేనేజర్ పడకంటి వెంకటేశం లు అన్నారు ది ఆదర్శ్ బ్యాంకు బోయినపల్లి శాఖ 27వ వార్షి కోత్సవ వేడుకల సందర్భంగా ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపి బ్యాంకు లో అందిస్తున్న సేవలను గురించి వివరించారు . ప్రతి బ్యాంకు ఖాతాదారులు తం చిన్నారులను బ్యాంకు లో చిన్ననాటి నుండే డబ్బులు పొదుపు చేసుకొనేలా ప్రోత్సహించలని అయన సూచించారు వివిధ పాఠశాలలలో కిడ్డీ బ్యాంకుల విధి విధానాలపైన విద్యార్థులకు పూర్తి స్థాయి లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు , తమ బ్యాంకు లావాదేవీలు 1,300 కోట్ల బిజినెస్ మైలురాయిని దాటిందని తెలిపారు చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధికై నిరంతరం సేవలు అందిస్తున్నామని , బ్యాంకు వినియోగం వలన కలిగే లాభాలపట్ల సామాజిక కార్యక్రమాలు నిరవహిస్తున్నామన్నారు చిన్న చిన్న విధి వ్యాపారాల అభివృధికి పది వేల నుండి – నుండి 50,వేల వరకు సత్వర లోన్లు అందజేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబంది శ్రావణి. కమలేష్ కుమార్.ప్రియాంక. సుమా..తదితరులు పాల్గున్నారు .

## ఘనంగా ఆదర్శ బ్యాంక్ 27వ వార్షికోత్సవం వేడుకలు

**చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు ఆదర్శ్ బ్యాంక్ చేయుత**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**ది ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు బోయినపల్లి శాఖ బుధవారం 27వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బ్రాంచి మేనేజ్మెంట్ కు చెందిన మేనేజరు కె. బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి వెంకటేశం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదర్శ బ్యాంకు ఇప్పటికే 1,300 కోట్ల బిజినెస్ మైలురాయిని దాటిందని అన్నారు. చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు చేయూత అందించు దిశలో ముందుకు వెళ్తున్న బ్యాంకు నిరంతరం సేవలు అందిస్తూ, ఎన్నో విధాలుగా సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు ( పిల్లలకు పొదుపు చేయుటకై కిడ్డీ బ్యాంకు వీధి నందు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి కొరకు స్వానిధి లోన్స్ రూపాయలు 10,000/- నుండి 50,000/- వరకు ) సత్వరము మంజూరు చేసే విధంగా చర్యలు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నో విధాలుగా సేవలు అందించు బ్యాంకుగా ఆదర్శ బ్యాంకు ముందుకు వెళ్తుందని, అందరూ ఇట్టి బాధ్యత కలిగిన బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో సహకరించవలసిన అవసరం ఉందని ఇందుకోసము బ్యాంక్ చైర్మన్ జి.మదన గోపాల స్వామి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

## బషీరాబాద్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు అశోక్ రాజు



**బషీరాబాద్ ఫిబ్రవరి 06ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో జయంతి కాలనీలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, అంజిలప్ప, బాలకృష్ణ, రిటైర్డ్ టీచర్ మొగులప్ప, మాజీ సర్పంచ్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జయంతి కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ఉపాధ్యక్షుడు అశోక్, రాజు, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ , కార్యదర్శి మొగులప్ప ,అధికార ప్రతినిధి దశరథ, ప్రచార కార్యదర్శి మహేష్ కార్యనిర్వాహక సభ్యులు నరేష్, నరసింహులు కృష్ణ ,సందీప్, వంశి, రాకేష్ , కమిటీ సభ్యులు రాములు వెంకటేష్ రమేష్ సంజీవయ్య ప్రవీణ్ కుమార్ రాములు, మల్లేష్ ,రాజు ,రాములు నవీన్ లను గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు, మాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య ,మల్లేష్, నర్సింలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**ప్రశ్నించే గొంతుకలు కాదు, పరిష్కరించే నాయకులు కావాలి**

**ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం , బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని.. చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు... పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు... విద్యారంగ సమస్యలపై





అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని... ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డిగ్రీ యాజమాన్య కళాశాల ప్రతినిధి ఊటుకూరు రవీందర్ రెడ్డి గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా వీఎన్నార్ టీం ఇంచార్జ్ మాసం రత్నాకర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, వేల్పుల తిరుపతిరెడ్డి, వివిఎన్ఆర్ టీం సభ్యులు సభ్యులు ఆనందం, కనపర్తి జగదీశ్వర్, తోపుల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, రాజు, మల్లేశం, మడుపు ప్రవీణ్ రెడ్డి, యేసు రత్నం, గోనె ఎల్లప్ప, కల్లూరు చందన తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 15 నామినేషన్లు

**గ్రాడ్యుయేట్ స్థానానికి 12 ...ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 3**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి) :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 12 మంది నామినేషన్ వేయగా టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి..సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన లంటు చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేయగా కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన యాదగిరి శేఖర్ రావు తరఫున పచ్చునూరి సురేందర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన దేవతి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పెరుందేవి గూడేనికి రైకల సైదులు,




జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండం పల్లికి చెందిన గుయ్య సాయి కృష్ణమూర్తి, కరీంనగర్ నగరానికి చెందిన ఎడ్ల సాయి కృష్ణప్రియ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దొడ్ల వెంకటేశం, మంచిర్యాల జిల్లా తిరుమలగిరి కాలనీకి చెందిన కొమిరెడ్డి మహేష్, నిజామాబాద్ కు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొసునూరు పల్లికి చెందిన వేముల విక్రమ్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి, మెదక్ జిల్లా టేకుమల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లికి చెందిన మల్కా కొమురయ్య, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యూ మల్కాపూర్ కు చెందిన వై. అశోక్ కుమార్ ఉపాధ్యాయుల



ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ వేసిన ఆదిలాబాద్ జిల్లా యాపల్ గూడాకు చెందిన మంచి కట్ల ఆశమ్మ మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడేనికి చెందిన కంటే సాయన్న మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్ మరో సెట్ నామినేషన్ అందజేశారు. 06.02.2025 నాటికి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

# బేడ బుడగ జంగం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**పూరి గుడిసెల్లో 80శాతం మంది నివాసం**

**అభివృద్ధి కి నోచుకోని ఎస్సి ఉపకులలు**

**రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు**

**జమ్మికుంట, ఫిబ్రవరి06, ( ప్రజాజ్యోతి ) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ఎస్సీ ఎబిసి వర్గీకరణలో ఏ కేటగిరిలో 15 సంచార జాతులను చేర్చి 1 శాతం రిజర్వేషన్ కల్పించరాని దీనితో 50 శాతం ఆనందంతో 50% బాధతో ఉన్నామని బేడ బుడగ జంగాలకు తోపాటు ఉప కులాలైన దాసరి, హెూలీయ దాసరి, కులాలను ఏ కేటగిరిలో చేర్చి న్యాయం చేయాలని బేడ బుడగ జంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు.. 2024 సంవత్సరంలో కుల గణన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5 తారీకున అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు, ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీం అత్తర్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు... రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మూడు విభాలుగా ఏ బి సి చేసినరని, రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా దామాషా పద్ధతి ప్రకారం చేసినందుకు బాధా



కలుగుతుందని అన్నారు.. 17 లక్షల పైగా ఉన్న సంచార జాతులకు1 పర్సెంట్ కేటాయించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.. బిసి సమాజ సామాజిక వర్గానికి సంబంధించి కుల గణన ఆధారంగా వారికి రిజర్వేషన్ కేటాయించారు. అదేవిధంగా ఎస్సీ వర్గానికి కూడా కుల గణన ఆధారంగా రిజర్వేషన్ కేటాయించినట్టయితే ఏ లో ఉన్న 15 కులాలకు, 3 పర్సంటేజీ వచ్చేదాన్ని మేము నమ్ముతున్నామని అన్నారు. 2011 నుండి. 2024 మధ్యలో 13 సంవత్సరాలు తేడా లో 3 పర్సంటేజ్ రావడం ఏంటని దయచేసి రాష్ట్ర ప్రభుత్వానికి కుల గణన ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ మరో మారు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ కూడా నియమించారు. వెనుకబడ్డ ఉపకులాలైన వారికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.. స్వాతంత్రం వచ్చి 76, సంవత్సరాలు గడుస్తున్నా మా బేడ బుడగ జంగాలు ఇప్పటికి 80 శాతం పూరి గుడిసెలో నివసిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్లల్లో మా బేడ బుడగ జంగాలకు 20 శాతం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో మరో 20 శాతం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బేడ బుడగ జంగాలు వేయి గజాల స్థలం ఇచ్చి ,కమిటీ హాలు నిర్మించి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పస్తం పరుశరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనరాశి గిన్నె వెంకట్, కోశాధికారి డొక్కా రాజేష్, జిల్లా అధ్యక్షుడు పస్తం శివ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)** హనుమకొండ బార్ అసోసియేషన్ న్యాయవాది గంధం శివ పై హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతారాం రెడ్డి బృందం చేసిన దాడిని ఖండిస్తూ గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. దాడి చేసిన పోలీసులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం




**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 06,ప్రజాజ్యోతి,:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని దుర్షెడ్ డివిజన్ లో గురువారం శ్రీ బంగారు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భా గంగా రెండవ రోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు,వేదపండితులు శ్రీరాంభట్ల కార్తీక్ శర్మ బృందం దేవరాజ్, ప్రశాంత్ శర్మ, మధుసూద నాచా ర్యులు ఆధ్వర్యంలో రెండవ రోజు హెూమం,108 కలశాలతో మహాస్నప నము ,సాయంకాలం ధాన్యాదివాసము ఫలాదివాసము పుష్పాది వాసము పూజా కార్యక్రమాలను నిర్వహించారు.డివిజన్ కి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కోరుకంటి వేణుమాధవ రావు,సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి,సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,నందల తిరుపతి, వేము ల రామచంద్రం పలు కుల సంఘాల సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## వీడిన మమత హత్య కేసు మిస్టరీ

**చొప్పదండి, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):** గంగాధర మండలం కురిక్యాల ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ సమీపంలో కరీంనగర్ జగిత్యాల హైవే రోడ్డుపై గత నెల 27న లభ్యమైన మమత శవం తాలూకు మిస్టరీ వీడింది. మమతను సుపారి తీసుకొని హత్య చేసిన నిందితుడిని, అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ ప్రకాష్ గౌడ్ వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా కాసిపేటకు చెందిన మేడ మమత (25) భర్తతో మనస్పర్థలు వచ్చి ప్రస్తుతం మంచిర్యాల్ లో బంధువుల ఇంట్లో ఉంటుంది. క్యాటరింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. అయితే రామకృష్ణాపూర్ కు చెందిన సింగరేణి ఉద్యోగి కులుమల్ల భాస్కర్ తో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో భాస్కర్ అక్క కులుమల్ల నర్మద తన తమ్ముడి సంసారం మమత వల్ల దెబ్బతింటున్నదని భావించింది. తనను అడ్డు తొలగించాలని భావించి లక్షెట్టిపేట కు చెందిన గుంపుల రఘు అనే వ్యక్తి ద్వారా అదే గ్రామానికి చెందిన వేల్పుల కళ్యాణ్ తో ఐదు లక్షల కు డీల్ మాట్లాడుకున్నారు. ఇందుకు నర్మద తండ్రి రాయలింగు ,బావ వెంకటేష్ సహకరించారు. మొదటగా 60000 అడ్వాన్స్ కళ్యాణ్ కు ఇచ్చారు. కళ్యాణ్ పథకం ప్రకారం మమత ఫోన్ నెంబర్ తీసుకొని పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే గత నెల 25న సెల్ఫ్ డ్రైవింగ్ కారు అద్దెకు తీసుకొని మమతను అతని నాలుగేళ్ల కుమారుడిని కారులో తీసుకువెళ్లాడు. ఈ దృశ్యం మంచిర్యాల లోని ఒక రెస్టారెంట్ సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. ఆ రోజంతా మంచిర్యాల ప్రాంతంలోనే కారులో తిప్పుతూ సాయంత్రం 6 గంటల సమయంలో కత్తితో మెడపై పొడిచి నైలాన్ తాడుతో గొంతు బిగించి హత్య చేశాడని సీఐ పేర్కొన్నారు. అనంతరం నర్మద, తదితర నిందితులను పిలిపించి శవాన్ని చూపించి మిగతా నాలుగు లక్షల రూపాయలు తీసుకున్నాడు. అదే రోజు రాత్రి కారులో బయలుదేరి, లక్సెట్టిపేట, ధర్మపురి మీదుగా కురిక్యాల వచ్చి మమత శవాన్ని రోడ్డు పక్కన పడేసి బాబుని తీసుకొని హైదరాబాద్ పారిపోయాడు. సిఐ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అసమాన ప్రతిభ కనబరిచి నిందితులను పట్టుకున్న పోలీసులను సిఐ అభినందించారు. గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ లు జంపయ్య, శ్రీధర్, ఐటీ సెల్ కానిస్టేబుళ్లు ప్రదీప్, మహేందర్ లను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## టీయూడబ్ల్యూజే మహాసభలను విజయవంతం చేయాలి

**కొడిమ్యాల ప్రెస్ క్లబ్ జిల్లాలోనే ప్రత్యేకం**




**కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):**ఈ నెల 9న వేముల వాడలో జరిగే మూడు జిల్లాల టియూడబ్ల్యూజే మహాసభలను విజయవంతం చేయాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ,ప్రెస్ క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు బూర్ల రమేష్,జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు అడ్లగట్ల గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.మండల ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా నాయకులను ఘనంగా సన్మానించారు.జగిత్యాల జిల్లాలో 4 యూనియన్లు ముందంజలో ఉన్నాయని అందులో ప్రథమంగా గంగాధర్ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల యూనియన్ ఉందని జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల మహాసభ ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఈ సభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కొడిమ్యాలలో సన్నాహక సభ ఏర్పాటు చేశారు.అనంతరం టియూడబ్ల్యూజే మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మహాసభల పోస్టర్ ని ఆవిష్కరించారు.జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్ లు మాట్లాడుతూ కొడిమ్యాల ప్రెస్ క్లబ్ జగిత్యాల జిల్లాలోనే ప్రత్యేకమని వేములవాడ లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.కొడిమ్యాల అంటే ఒక ప్రత్యేకత అని ఈ గుర్తింపు చివరి వరకు కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్,జిల్లా నాయకులు ఇమ్రాన్,కొడిమ్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**కొడిమ్యాల, జనవరి 06,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ తీన్మార్ మల్లన్నపై కొడిమ్యాల మండల రెడ్డి సంఘం ప్రతినిధులు గురువారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరు పెట్టి దూషించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.తన రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేకంగా రెడ్డి సామాజిక వర్గంపై ఇష్టారాజ్యంగా మాట్లాడిన ఘటనపై విచారణ జరిపి తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్య తీసుకోవాలని మండల రెడ్డి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి,కోశాధికారి కిషన్ రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి ,ముత్యం రెడ్డి,లింగారెడ్డి,నరసింహారెడ్డి ,రాంరెడ్డి,శేఖర్ రెడ్డి,జితేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన కేవలం అగ్రవర్ణాల కొరకే




**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి:** టి.ఆర్.ఎస్.వై నియోజకవర్గ నేత ఓజ్జల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన బీసీల మనోభావాలను దెబ్బ తీసే విధంగా అగ్రవర్ణాలకు తక్కువ ఉన్న జనాభాను ఎక్కువ చూపడం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వం చేపట్టిన సకల జన సర్వేలో బీసీలు రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉంటే గడిచిన 10 సంవత్సరాలలో బీసీల శాతం కేవలం రెండు లక్షలే పెంచిచూపడం కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సర్వే లెక్కలు ఉన్నది ఉన్నట్లు ప్రకటించాలని రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## అంబారిపెట గ్రామస్తులంతా ఏకమై అన్యమత ప్రచారం నిషేధం అని బోర్డ్స్




**జగిత్యాల రూరల్ , ఫిబ్రవరి 6, (ప్రజాజ్యోతి):** జగిత్యాల మండలంలోని అంబారిపెట్ గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని అంబారిపెట్ గ్రామస్తుల, యూత్ సబ్యులు అందరు కలిసి అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని బోర్డ్ పెట్టారు ఒకవేళ ఎవరైనా వచ్చి ప్రచారం చేస్తే తగు చరియలు తీసుకోబడును అని తీర్మానం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అందరు పాల్గోన్నారు

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల, ఫిబ్రవరి 6, (ప్రజాజ్యోతి). :** జగిత్యాల పట్టణ 17వవార్డు కి చెందిన గుండారపు రాజశేఖర్ గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా స్థానిక యువ నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్ రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ హాస్పిటల్ లో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల50 వేల రూపాయల ఎల్ఓసి ని రాజశేఖర్ కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో ఈరోజు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్. 2లక్షల50వేల ఎల్ఓసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు రాజశేఖర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్‌ను బీసీ సమాజం క్షమించదు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.



**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.:** గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో బీసీలను అణిచివేసిన విధానాన్ని బీసీ సమాజం మరిచిపోదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు స్థానిక సత్తుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుతూ, ఇటీవలన కాంగ్రెస్ పార్టీ కులగణన ను అసెంబ్లీలోఆమోదించటంతో యావత్ తెలంగాణ బీసీ ప్రజానీకం సంతోషంగా ఉందని,దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులాలవారీగా జనాభా లెక్కలను తీయటం సంతోషకరమని ఆయన అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పటం, శుభ పరిణామం అని ఆర్థికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి ఉన్నారని ,ఈ సమాజంలో వారు కూడా ఆత్మగౌరవంతో జీవించాలని మొట్టమొదటిసారిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు రిజర్వేషన్లను తీసుకువచ్చారని, ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందని వారు తెలిపారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణిచివేసే కుట్రలో భాగంగా 34 శాతం ఉన్న రిజర్వేషన్లు, 21 శాతాన్ని తగ్గించిన దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన మండిపడ్డారు. ఈనాడు బలహీన వర్గాల ఉన్నత కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తా ఉంటే ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్,బిజెపిలు మాత్రం దాన్ని అడ్డుకునేటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాయని,ఎన్నడు బీసీల గురించి మాట్లాడినటువంటి కల్వకుంట్ల కవిత కూడా బీసీల ఆర్థిక స్థితిగతులపై ఆర్టికల్స్ రాయటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ బీసీ సమాజం చాలా చైతన్యం కలిగిన వారిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణచివేసిన విధానాన్ని మర్చిపోరని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్ అందిస్తానన్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, సీనియర్ బీసీ సంఘ నాయకులు వినుకొండ కృష్ణ, సుబ్బారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం ఎన్ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మానుకోట ప్రసాద్, దుస్తా వెంకటేశ్వర్లు, పాపారావులతో పాటు గా పెద్ద సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మట్టా.





**సత్తుపల్లి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.:** పట్టణంలోని గుడిపాడు రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ దుర్గా పార్వతి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ వార్షికోత్సవం ఇంత ఘనంగా ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందని, దుర్గ పార్వతి దీవెనలు అందరిపై మెండుగా ఉండాలని కోరినారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,చల్లగుండ్ల కృష్ణయ్య, బొంతు చంద్రశేఖర్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన బీసీ నాయకులు.



**సత్తుపల్లి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి కుల గణన లో బీసీ రిజర్వేషన్ 46% ను ప్రకటించిన సందర్భంగా గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా బిసి కులగణన చేపట్టటం, అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, సీనియర్ బీసీ సంఘ నాయకులు వినుకొండ కృష్ణ, సుబ్బారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం ఎన్ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మానుకోట ప్రసాద్, దుస్తా వెంకటేశ్వర్లు, పాపారావులతో పాటు గా పెద్ద సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో డిపెండెంట్ ల వయసు పెంపు



**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి:**సింగరేణిలో డిపెండెంట్ ల వయసు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఏఐటియుసి కృషి ఫలితంగానే సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. కార్మికుడు మరణించిన లేదా మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన వారసుడికి 35 సంవత్సరాల లోపు వయసు ఉంటేనే ఇదివరకు ఉద్యోగం ఇచ్చేవారని, నేడు విడుదల చేసిన సర్క్యులర్ ఆదేశాలతో 40 సంవత్సరాల వయసు ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగం ఇస్తారని పేర్కొన్నారు. 2018 మార్చి 9 నుండి 2024 జూన్ 9 వరకు పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఈ కొత్త సర్క్యులర్ తో ప్రస్తుతం ఉద్యోగాలు లభిస్తాయని, కొన్ని సంవత్సరాల నిరీక్షణకు ఈ కొత్త సర్క్యులర్ తో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఊరట లభిస్తుందని తెలిపారు.

## కోతుల వల్ల పల్టీ కొట్టిన ఆటో



**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:**పట్టణంలోని సింగరేణి పాఠశాల సమీపంలో అకస్మాత్తుగా కోతులు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టి డ్రైవర్ కు గాయాలైన ఘటన గురువారం జరిగింది. ఆటో సింగరేణి పాఠశాల సమీపంలోకి వచ్చేసరికి కోతులు ఒక్కసారిగా అడ్డురావడంతో వాటిని తప్పించే క్రమంలో ఆటో పల్టీ కొట్టి డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. ముఖ్యంగా ఇల్లందు పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, ద్విచక్ర, భారీ వాహనాలు ఆ కోతులను తప్పించబోయి గతంలో అనేక ప్రమాదాలు జరిగిన ఘటనలను ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు చొరవచూపి కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్గీకరణ ఆమోదం పట్ల మంత్రి పొంగులేటిని సన్మానించిన నారపోగు వెంకట్..





**తల్లాడ, ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని ఆమోదించడం పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ ఆధ్వర్యంలో దళిత నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వెంకట్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు మంత్రిని శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంపూర్ణ ఫలాలు అందాలంటే వర్గీకరణ ద్వారానే సాధ్యమవుతుందని గుర్తించి ఆమోదించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు మాలలపై తీవ్ర కుట్ర

### ఎస్సీ వర్గీకరణలో మాల మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగింది



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం టౌన్ మాల మహానాడు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ, శ్రీను.మాట్లాడుతూ మాల మాల ఉపకులాలకు ఐదు పర్సెంట్ కాదు ,ఐదు శాతం కాదు ,ఇంకా వారి జనాభాను బట్టి కొత్త సెన్సెస్ లెక్కల ప్రకారం వారికి రావలసిన వాటాను పెంచవలసిన అవసరం ఎంతైనా రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ,వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కలు అవి నమ్మశక్యంగా లేవు రాష్ట్ర అసెంబ్లీలో కూడా వివరాలు ప్రవేశపెట్టలేదు కాబట్టి మాలలకి వాటిపై అపోహ ఉన్నది కాబట్టి దాన్ని మాలలు అంగీకరించడం లేదు ఇంకా అన్యాయం జరిగింది ఇది అబద్ధం అని వారు అన్నారు ఎందుకంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వాటాలుగా పంచుకోటానికి కాదు కలిసి ఉండి అధికారం వైపు ప్రయాణించడానికి అని వారు తెలిపారు .ఎందుకంటే మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్లు ముక్కలు గాచేసి విడిపోవటానికి కాదు అని వారు అన్నారు.మాల మాల ఉపకులాలకి నాయ్యం చేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈరోజు వారు సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వాటాలుగా పంచుకోటానికి కాదు కలిసి ఉండి అధికారం వైపు ప్రయాణించడానికి కానీ వారు గుర్తుంచుకోవాలి ఎందుకంటే మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్లు ముక్కలు చేయటానికి కాదు , ఎదగాలని వివేక్ వెంకట్ స్వామి సూచించారు .కాబట్టి మాలలు అందరు కూడా సమన్వయంతో ఉండి రాజ్యాధికారాన్ని సాధించాలి రానున్న ఎలక్షన్ లో స్థానిక సంస్థలు కావచ్చు జడ్పిటిసి ఎంపిటిసి అన్ని ఎలక్షన్లో మాలలు పోటీ చేసేదానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి కాబట్టి రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ బిజెపి లకు మాలలు తగిన బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి గొట్టేముక్కల శ్రీనివాస్ దామల్ల సత్యం పాల్గొన్నారు.

## లక్కినేనికి అస్వస్థత ...





**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు గురువారం అస్వస్థతకు గుర య్యారు. టేకులపల్లి మండలంలో ఇటీవల నగిరి విత్తనాల విషయంలో రైతుల ఫిర్యాదు మేరకు టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. లక్కినేనికి విరోచనాలతో పాటు బిపి, షుగర్ లేవెల్స్ సబ్ జైల్ అధికారులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం లక్కినని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా లక్కినేనిని ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు వెళ్లి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

## సియంతో ఎస్టి ఎమ్మెల్యే, యంపిలు భేటీ


**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో గురువారం హైదరాబాద్ లో ఎస్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎంపీ భేటీ అయ్యారు. ముందుగా సీయంకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీయంను కోరారు. ఆదివాసి ప్రాంతాల్లో రహదారులు, ఇందిరమ్మ ఇల్లు, బోరుబావులు, విద్యుత్తు, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయత్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, వైరా ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు చేసినందునే శిక్షలు



**ఇల్లెందు, ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి:**రైతులను మోసగించి డబ్బులు దండుకొని నకిలీ విత్తనాలను అంటగట్టిన విషయంలో మోసపోయిన రైతులు కేసు పెట్టినందనే లక్కినేని సురేందర్ పై కేసు నమోదయిందే తప్ప కాంగ్రెస్ చేసిందేమి లేదని ఇల్లెందు పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యంలు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ కుట్రలతో కేసులు బనాయిస్తూ, దాడులు చేస్తున్నారంటూ చేస్తున్న అవాస్తవ ఆరోపణలను తిప్పి కొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి స్వార్థ ప్రయోజనాలకు బీఆర్ఎస్ పార్టీలో చేరి భూ దందాలు, ఇసుక దందాలు చేసిన విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే గడిచిన ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని విమర్శించారు. నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని మాజీ సీఎం కెసిఆర్ చెప్పిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన లక్కినేని సురేందర్ ను వెనుకేసుకురావడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం వల్ల రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని ఎవరిని భయపెట్టి, ప్రలోభ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పట్టం కడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు యదళ్ళపల్లి అనసూయ, సుదర్శన్ కోరి, జాఫర్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరుడుని ఆశీర్వదించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**పాలేరు ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గం పరిధిలోకూసుమంచి మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బజ్జూరి నర్సిరెడ్డి కనకమ్మ గార్ల కుమారుడు బజ్జూరి ఉపేందర్ రెడ్డి ని గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి నూతన వరుడును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరి. గోపాలరావు, ఏఎంసీ డైరెక్టర్ సరోజన మండల నాయకులు. బజ్జూరి. వెంకటరెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి,కందులూరు ఏడుకొండలు, కందు నూరి లక్ష్మీనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలకు రు.10 లక్షల ఫర్నిచర్ వితరణ.



### నోష్ ల్యాబ్ సిబ్బందిని అభినందించిన హెచ్ఎం.

**సత్తుపల్లి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.:** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ నోష్ ల్యాబ్ యాజమాన్యం గత పది రోజుల క్రితం బాలికల ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అవసర ఉండటంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు వారికి సమాచారం అందించగా రూ 7 రూపాయల విలువైన ఫర్నిచర్ ను పాఠశాలకు అందజేశారు. ఇంకా పాఠశాలకు అవసరం ఫర్నిచర్ ఉందని సమాచారం తెలియజేయడంతో గురువారం రూ. 3 లక్షల రూపాయలు విలువైన ఉపాధ్యాయులకు 10 ఎస్ టైప్ కుర్చీలు, 10 క్లాస్ రూమ్ టేబుల్స్, 2 ఆఫీస్ రూమ్ టేబుల్స్, 6 లైబ్రరీ ఐరన్ సేఫ్ బీరువాలు, రెండు సైన్స్ ల్యాబ్ ఐరన్ సేఫ్ బీరువాలు, 2 రివాల్వింగ్ చైర్స్ ను అందజేశారు. మొత్తం రూ 10లక్షల రూపాయల ఫర్నిచర్ అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు నోష్ ల్యాబ్ సిబ్బందిని, ఫర్నిచర్ వచ్చేందుకు కృషి చేసిన చిట్టి కుమారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంతటి ఫర్నిచర్ పాఠశాలకు సమకూర్చటం అభినందనీయమని, దాతల సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు.

## అన్నివర్గాలను కలుపుకుపోయే నాయకులు కాపా సుధాకర్..

### కాంగ్రెస్ యువజన నేత కటికి కిరణ్..



**తల్లాడ, ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల కార్యకర్తలను, నాయకులను కలుపుకుపోయే నాయకుడు కాపా సుధాకర్ అని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు కటికి కిరణ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోసూరు వెంకటేశ్వర్లు విధానాలు నచ్చకే పార్టీ అతన్ని పక్కన పెట్టిందన్నారు. పార్టీ ఆదేశించిన ఏ సమావేశానికి అతను ఎప్పుడూ హాజరు కాలేదని, బీసీనని చెప్పుకుంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. పదేళ్లుగా తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాపా సుధాకర్ నిరంతరం శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా పార్టీని మండలంలో ఊపిరి పోస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అందర్నీ కలుపుకు పోతున్నాడని అన్నారు. పార్టీ సభ్యత్వాలు పేరుతో ప్రజల నుండి కేవీ నగదును వసూలు చేశాడని ఆరోపించారు. మరోసారి పార్టీపై, నాయకులపై అవాకులు, చవాకులు పేలితే ఊరుకోమని కిరణ్ ఘాటుగా హెచ్చరించారు.

# సూర్యతో పూజా హెగ్డే



ఇండస్ట్రీలో కొత్త ముద్దుగుమ్మల సందడి కనిపిస్తుంది. రీసెంట్‌గా వచ్చిన అందాల భామలు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటూ పాన్ ఇండియా హీరోయిన్స్ గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మరికొంతమంది భామలు ఇప్పటికీ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే చేసిన సినిమాలు కూడా ఫ్లాప్ అవుతున్నాయి. ఈ హీరోయిన్ పరిస్థితి కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతూ వచ్చాయి .. దాంతో ఛాన్స్ లు అందుకోవడంలోనూ వెనకబడింది ఈ అమ్మడు మొత్తానికి ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటుంది. అంతే కాదు ఓ ఫ్లాప్ సినిమాతో ఓ స్టార్ హీరోతో సినిమా చేసే ఛాన్స్ అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఓ సూపర్ హిట్ సినిమా వస్తే.. హీరో, హీరోయిన్స్ కు ఆఫర్స్ క్యూ కట్టడం మనం చూస్తూనే ఉంటాం. ఒక్క సినిమాతో హిట్ అందుకొని నాలుగు ఐదు సినిమాలను లైనప్ చేస్తున్నారు. కాగా ఇప్పుడు ఓ హీరోయిన్ డిజాస్టర్ సినిమాతో స్టార్ హీరోలో ఛాన్స్ అందుకుంది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా చెప్పింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే. ఒకప్పుడు టాలీవుడ్ ను ఏలింది పూజాహెగ్డే. ప్రస్తుతం వరుస ఆఫర్స్ అందుకుంటుంది. పూజా హెగ్డే నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. తెలుగు, తమిళ్, హిందీ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రీసెంట్ గా బాలీవుడ్ లో దేవా అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత ఇప్పుడు సూర్య సినిమాలో ఛాన్స్ అందుకున్నది.

# లైగర్ సినిమా చేయడం అనన్యకు ఇష్టం లేదు

## షాకింగ్ విషయం చెప్పిన చుంకీ పాండే



డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన సినిమా లైగర్. ఈ సినిమా విడుదలకు ముందు ఎన్నో అంచనాలను క్రియేట్ చేసింది. విజయ్ సిక్స్ ప్యాక్, అలాగే డిఫరెంట్ లుక్ తో కనిపించి ఆశ్చర్యపరిచాడు. అలాగే సినిమా బాక్సింగ్ నేపథ్యం అనగానే సినిమా పై ఆసక్తి నెలకొంది ప్రేక్షకుల్లో.. అంతే కాదు సినిమాకు ముందు ప్రమోషన్స్ కూడా అదే రేంజ్ లో చేశారు. సినిమ ఇండియాను షేక్ చేస్తుదంటూ ప్రమోషన్స్ అదరగొట్టారు. కానీ సినిమా విడుదల తర్వాత సీన్ రివర్స్ అయ్యింది. ఊహించని విధంగా లైగర్ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తాకొటింది. లైగర్ సినిమా ప్రేక్షకులను దారుణంగా నిరాశపరిచింది. లైగర్ సినిమా కథ పరంగా ఓకే అనిపించినా కూడా ప్రేక్షకులకు మాత్రం కనెక్ట్ అవ్వలేదు. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అలాగే ఈ సినిమాలో మైక్ టైసన్ కీలక పాత్రలో కనిపించాడు. వీరితోపాటు రమ్యకృష్ణ, అలీ, చుంకీ పాండే కూడా నటించారు. అయితే లైగర్ సినిమా గురించి హీరోయిన్ అనన్య పాండే తండ్రి చుంకీ పాండే షాకింగ్ కామెంట్స్ చేశారు. లైగర్ సినిమా చేయడం అనన్యకు ఇష్టం లేదు అని అన్నారు చుంకీ పాండే.. తాజాగా చుంకీ పాండే మాట్లాడుతూ.. లైగర్ సినిమాను అనన్య ఇష్టం లేకుండానే ఒప్పుకుందని అన్నారు. లైగర్ సినిమా ఛాన్స్ వచ్చినప్పుడు అనన్య చాలా ఆలోచించింది. ఆ సినిమాలో హీరోయిన్ రోల్ కు సెట్ అవ్వను అని భావించింది. మరీ చిన్న పిల్లల కనిపిస్తాను అని తెగ ఫీల్ అయ్యింది. నా దగ్గరకు వచ్చి ఆ విషయం చెప్పింది.



# ఎట్టకేలకు 'టాక్సిక్' సెట్‌లోకి స్టార్ హీరోయిన్

యశ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో చాలా మంది స్టార్ ఆర్టిస్టులు నటిస్తున్నారు. ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేషి, కియారా అద్వానీ, తారా సుతారియా వంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే వీళ్ళందరూ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం బెంగళూరులో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుండగా, నటి నయన తార కూడా సెట్ లోకి అడుగు పెట్టింది. ప్రముఖ మలయాళ చిత్ర దర్శకురాలు గీతు మోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సంవత్సరం యష్ పుట్టినరోజు సందర్భంగా 'టాక్సిక్' సినిమా టీజర్ విడుదలైంది.

# ఇంగ్లండ్‌ను వణికించిన భారత్

స్పోర్ట్స్

## ఫీల్డింగ్‌తోనే పోయించారు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ తన ఫీల్డింగ్ పవర్ ఏంటో చూపించింది. కుర్రాళ్లు యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా నుంచి సీనియర్లు కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వరకు అంతా ఫీల్డింగ్‌లో దుమ్మురేపారు. ఒకదశలో 8.5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 75 పరుగులతో బలంగా కనిపించింది ఇంగ్లండ్. ఆ తర్వాత 2 పరుగుల వ్యవధిలోనే ఏకంగా 3 వికెట్లు కోల్పోయింది బట్లర్ సేన. దీనికి బౌలర్ల కంటే ఫీల్డర్లకే ఎక్కువ క్రెడిట్ దక్కుతుంది. ముఖ్యంగా జైస్వాల్, అయ్యర్ పెట్టిన ఎఫర్ట్‌ను తప్పకుండా మెచ్చుకోవాల్సిందే.

**కపిల్‌దేవ్‌ను గుర్తుచేశాడు!**

హర్షిత్ రాణా వేసిన ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ లెగ్ సైడ్ షాట్ కొట్టాడు. అయితే బంతి సరిగ్గా కనెక్ట్ అవకపోవడంతో గాల్లోకి లేచింది బంతి. అయితే బౌండరీకి ఇవతల ఉన్న బంతిని సర్కిల్‌లో నుంచి పరిగెత్తుకుంటూ వెళ్లి డైవ్ చేసి అందుకున్నాడు జైస్వాల్. లెజెండ్ కపిల్ దేవ్ మాదిరిగా బ్యాక్ రన్నింగ్ చేసి అసాధ్యమైన క్యాచ్ పట్టాడు. వెనక్కి పరిగెడుతున్నా బంతి మీద దృష్టి మరల్చలేదు. ఆఖరి వరకు దానిపై ఫోకస్ పెట్టాడు. ఆ తర్వాత అమాంతం పక్షిలా డైవ్ చేసి బంతిని అందుకున్నాడు.



కింద పడినా బాల్‌ను మాత్రం వదల్లేదు. మరోవైపు 26 బంతుల్లో 43 పరుగులతో ఊపు మీదున్న సాల్ట్‌ను రనౌట్ చేశాడు అయ్యర్. మూడో రన్ కోసం ప్రయత్నిస్తుండగా బౌండరీ నుంచి బాల్‌ను పట్టుకొని నేరుగా కీపర్‌కు విసిరాడు అయ్యర్. బంతిని అందుకున్న వెంటనే వికెట్లు గిరాటేశాడు రాహుల్. అలా వెంటవెంటనే టాపార్డర్‌ను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ప్రెజర్‌లోకి నెట్టారు భారత ఫీల్డర్లు.

# అరంగేట్రం మ్యాచ్‌లో కళ్లు చెదిరే ఫీల్డింగ్.. జైస్వాల్ క్యాచ్ చూస్తే వావ్ అనాల్సిందే

"క్యాచ్ పట్టు, మ్యాచ్ గెలువు" అనే నానుడి క్రికెట్‌లో ఉండనే ఉంది. తాజాగా టీం ఇండియా తరపున వన్డేల్లో అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ కూడా తన అద్భుత ఫీల్డింగ్‌తో సత్తా చాటి ఇంగ్లండ్ జట్టుకు కోలుకోలేని షాక్ అందించాడు. తనలాగే అరంగేట్రం చేస్తున్న హర్షిత్ రాణా బౌలింగ్‌లో జైస్వాల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఆ ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్లు ఇంగ్లాండ్ డేంజరస్ ప్లేయర్లను ఎలా పెవిలియన్ చేర్చారో ఓసారి చూద్దాం.. టీం ఇండియా వన్డే జట్టులో ఇద్దరు ఆటగాళ్ళు అరంగేట్రం చేశారు. తొలిసారి వన్డే ఆడుతున్నప్పటికీ.. నాగ్‌పూర్‌లో ఇంగ్లాండ్ భారీ షాక్ అదించి, అరంగేట్రంలోనే సత్తా చాటాడు. ఒకానొక సమయంలో భారీ స్కోరు సాధించే మూడ్‌లో కనిపించిన ఇంగ్లాండ్ జట్టుకు, టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇద్దరు ఆటగాళ్ళు – యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా



కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టారు. హర్షిత్ వేసిన బంతిని యశస్వి క్యాచ్ పట్టిన విధానం చూస్తే.. మెచ్చుకోకుండా ఉండలేదరంతే. ఈ క్యాచ్‌తో మ్యాచ్ గమనమే మారిపోయింది. ఆ తర్వాత ఇంగ్లాండ్ స్కోరు బోర్డు కొంత నియంత్రణలోకి వచ్చేలా చేశారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌కు ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ బలమైన ఆరంభాన్ని ఇచ్చారు. ఓపెనర్లు ఇద్దరూ స్కోరు బోర్డును వేగంగా పెంచుతూ కనిపించారు. కానీ, వారి సమన్వయ లోపానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా ఫిల్ సాల్ట్ రనౌట్ అయ్యాడు. అయితే, బెన్ డకెట్ రూపంలో డాషింగ్ బ్యాట్స్‌మన్ ఇంకా క్రీజులోనే ఉన్నాడు. బెన్ డకెట్ అనే ఈ ముప్పును తొలగించే పని టీమిండియాకు చెందిన ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్ళు తీసుకున్నారు. జైస్వాల్ తన మొదటి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. అద్భుతమైన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ డేంజరస్ ప్లేయర్‌ను పెవిలియన్ చేర్చాడు. వెనుకకు పరిగెత్తుతూ, రెండు చేతులతో అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నలుగురు దిగ్గజాలు ఔట్




2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఒకరిద్దరు కాదు ఏకంగా నలుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. దీనిలో ఒక ఆటగాడు వన్డే నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా ముగ్గురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గురించి చెప్పాలంటే, భారత్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్ ముగిసిన తర్వాత అతనికి చీలమండ గాయం అయినట్లు గుర్తించారు. కమ్మిన్స్ ఈ గాయం నుంచి సకాలంలో కోలుకోలేకపోయాడు. అతను ఇప్పుడు రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి పూర్తిగా దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా మరో ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా కొంతకాలంగా గాయాలతో బాధపడుతున్నాడు. భారత్‌తో జరిగిన సిరీస్ సమయంలో, అతనికి కాఫ్ సమస్య వచ్చింది. ఆ తరువాత అతను తుంటి గాయం కారణంగా ఆస్ట్రేలియా జట్టుకు దూరంగా ఉన్నాడు. పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ తర్వాత, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ కూడా రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు దూరంగా ఉండబోతున్నాడు. మిచెల్ మార్ష్ పేరు ఇప్పటికే లిస్ట్‌లో లేడు. ఆస్ట్రేలియా సెలెక్టర్ జార్జ్ బెయిలీ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి అతని తొలగింపును ధృవీకరించారు. ఈ ముగ్గురు ఆటగాళ్లతో పాటు, ఆస్ట్రేలియాకు చెందిన మరో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా అకస్మాత్తుగా వన్డే క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా జట్టులో అతని పేరు ఉంది. కానీ, ఇప్పుడు అతని స్థానంలో మరొక ఆటగాడిని తీసుకోవలసి ఉంటుంది. స్టోయినిస్ ఆస్ట్రేలియా తరపున టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో ఆడటం కొనసాగిస్తున్నాడు. ఇప్పుడు కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ స్థానంలో సీన్ అబాట్, స్పెన్సర్ జాన్సన్ ఆస్ట్రేలియా జట్టులో చోటు సంపాదించవచ్చు. బ్యూ వెబ్‌స్టర్ ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా చోటు సంపాదించడంలో ముందున్నాడు. మార్ష్ స్థానంలో భారత్‌తో జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేయడం ద్వారా అతను ఆకట్టుకున్నాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967